నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 17,మార్చి 2024




## సాధారణ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యం ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది



2లో...

## ప్రతీ గడపకు
# ఆరు గ్యారెంటీలు

- ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం
- బీజేపీ, బీ ఆర్ ఎస్ రెండూ ఒక్కటే
- పార్లమెంట్ ఎన్నికల్లో వాటికి ప్రజలే సరైన బుద్ధి చెప్పాలి
- మీ ఆశీస్సులతోనే గెలిచి గృహ నిర్మాణ మంత్రిని అయ్యాను
- ఇటీవలే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించుకున్నాం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- కూసుమంచి, జీళ్ళ చెర్వు లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం

ఖమ్మం, (సూర్య బ్యూరో) ప్రతీ గడపకు ఆరు గ్యారెంటీ పథకాలు చేరుతాయని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి, జీళ్లచెర్వు గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.... వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. 2వ పేజీలో...





## ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, (సూర్య బ్యూరో) : ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటుచేసి, కనీస మౌళిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివోలు, ఎంపీవోలు, ఏపీఎంలతో మహిళాశక్తి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. 2వ పేజీలో...

## చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ
# నిలబెట్టుకుంటాం



### రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఖమ్మం (సూర్య బ్యూరో): చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువుమదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన , కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 2వ పేజీలో...

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మైనింగ్ ఏ డి

లోపలపేజీలో...



## హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ హై స్కూల్ ద్వితీయ వార్షికోత్సవం

ముఖ్య అతిథులుగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




4 పేజీలో...

## పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

ఎంఈఓ ఎం ప్రభాకర్



4 పేజీలో...

# ప్రతీ గడపకు ఆరు గ్యారెంటీలు







మొదటి పేజీ తరువాయి

మరి కొద్ది గంటల్లో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్నారు. వేసవికాలంలో నే శంకుస్థాపన చేసిన అన్ని రోడ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, తాను కూడా గెలిచి పాలేరు నియోజకవర్గ ప్రజలు కోరుకున్న విధంగా గృహ నిర్మాణ శాఖ మంత్రిని అయ్యానని పేర్కొన్నారు. మొన్ననే భద్రాచలం వేదికగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని గుర్తు చేశారు. గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో లాభం పొందాలని కేంద్రంలో అధికారం లో ఉన్న ప్రభుత్వం,మొన్నటి వరకు అధికారం లో ఉన్న ప్రభుత్వం డ్రామాలడుతున్నాయని ఆరోపించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజల కోరికలు నెరవేర్చాడానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, హఫీజుద్దీన్, మదాసు ఉపేందర్, బారి వీరభద్రమ్, చెన్నా మోహన్, జూకురి గోపాల్ రావు , బజ్జూరి వెంకట్ రెడ్డి , పెంద్ర అంజయ్య, మంకెన వాసు, సూర్య నారాయణ రెడ్డి, జొన్నలగడ్డ రవి, యడవల్లి రామి రెడ్డి, అంజి రెడ్డి, వెంకట రత్నం, సెత్రం, పోటు లెనిన్, జిల్లా , నియోజక వర్గ, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెప్పిన ప్రతి మాట....ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం



మొదటి పేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ఐదు గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక మరో హామీని కూడా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లోఎంపీపీ వజ్జ రమ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవింద రావు, అరేకట్ల గురవయ్య, ఈపూరి శ్రీనివాస రెడ్డి, రాము, బట్ట పోతుల కిరణ్, పుల్లయ్య, సైదులు, వెంకటేశ్వరరావు, అంజని, నాగరాజు, రమేష్, కట్టేకొల సుధాకర్, మైసా శంకర్, బొడ్డు బొందయ్య, మదార్, శ్రీను, రామారావు, సుభాని తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేయాలి :జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

మొదటి పేజీ తరువాయి

ఈమేరకు ప్రతీ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీకి మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, హెచ్ఎం మెంబర్ కన్వీనర్ గా ఉంటారని తెలిపారు. గ్రామంలో రెండు, మూడు సంఘాలు ఉంటే పాఠశాలకు సమీపంలోని సంఘానికి తొలుత అవకాశం ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత రెండేళ్లకు కొనసాగే కమిటీలో విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎంపిక చేయాలని ఆయన అన్నారు. కమిటీ పేరిట బ్యాంక్ ఖాతా తెరవాలని ఆయన సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వసతులు ఏం కావాలో నివేదికను రూపొందించుకొని, వాటిని సమకూర్చుకోవాలన్నారు. తరగతి గదిలో



సరిపోను వెలుతురు వుండేలా ఎల్ఇడి లైట్లు, మంచి గాలి వచ్చే విధంగా కంపెనీ ఫ్యాన్లు అమర్చాలన్నారు. వేసవి సెలవులు తర్వాత విద్యార్థులు మళ్ళీ తిరిగి స్కూల్ కు వచ్చే సమయానికి మొత్తం మార్పు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా యూనిఫాం కుట్టే సామర్థ్యం కలిగిన మహిళా సంఘాలను గుర్తించి ఆర్డర్ ఇవ్వాలని సూచించారు. ఇక తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మరమ్మతులు, టాయిలెట్లను వినియోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ వసతుల కల్పన బాధ్యతలను జూన్ 10వ తేదీలోగా అమ్మ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర శర్మ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పరిషత్ సిఇఓ వినోద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యం ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది






**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 16:** భారత ఎన్నికల సంఘం సాధారణ లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని, దీనిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డిజిపి రవి గుప్తా, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి లోకసభ కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు . ఈ సమావేశానికి నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ట్రెయినీ ఐపీఎస్ మౌనిక లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ సాధారణ లోకసభ ఎన్నికల 2024 కు షెడ్యూల్ విడుదల చేసిందని, దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు . దేశంలో 7 దశలలో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని, మన తెలంగాణలో పోలింగ్ నాలగవ దశలో మే 13 వ తారీఖు జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా వారి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, జిల్లాలలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనీఖీలు నిర్వహించాలని, ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఎవరు ఎన్నికల దృష్ట్యా తీసుకోని వెళ్ళవద్దని అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, సదరు జప్తు పై ఎక్కడ అప్పీల్ చేయాలో ఆ వివరాలు రశీదులో నమోదు చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి వెంటనే అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా సామాజిక మాధ్యమాలలో ఎన్నికల యంత్రాంగంపై అపోహలు సృష్టించేలా వచ్చే ఫేక్ న్యూస్ లను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి ఖండించాలని అన్నారు. ఎన్నికల యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నూతన కలెక్టరేట్లో ఎన్నికల నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో అవసరమైన మేర సిబ్బంది, వసతులు కల్పించాలని అన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, సిపిఓ శ్రీనివాస్, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యస్ ఆర్. డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం





వైరా సూర్యమేజర్ న్యూస్: స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సభకు విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో వైరా ప్రాంతంలో డిగ్రీ కళాశాలను నిర్వహిస్తున్నామని,నైతిక విలువలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తున్నామని,గత సంవత్సరం ఐసెట్ ఫలితాలలో సిద్ధార్థ డిగ్రీ కళాశాలకు చెందిన మంచి కంటి ధనుష రాష్ట్రస్థాయి ర్యాంకు (94.98/100)సాధించిందని అదే రకంగా అనేకమంది విద్యార్థులు వివిధ యూనివర్సిటీ లలో మంచిర్యాంకు సాధించి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. రాబోయే పోటీ పరీక్షల్లో బాగా ప్రిపేర్ అయ్యి ఉన్నత మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు . అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత,కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు,యస్ యస్ యస్ పీఓ లింగారావు మరియు మజీద్,వేణు,రాము,చైతన్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు గులాబీ దళం ధర్నా



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:మండలం వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో మండల బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీరుపై మండిపడుతూ పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండించారు. ఈ కార్యక్రమంలో చెక్కిలాల లక్ష్మణరావు, లక్కినేని వినీల్, భూక్యా ప్రసాద్, కనగాల సురేష్ బాబు, కనగాల వెంకటరావు, మందడపు అశోక్ కుమార్, తేజావత్ తావు నాయక్, కొప్పుల గోవిందరావు, కొప్పుల రంగారావు, కోమటి ప్రసాద్, వంగా గిరిజాపతి, తేలూరి నాగేశ్వరావు, వంగా సురేష్, మల్లెల శ్రీను, మల్లెల సతీష్, షేక్ గౌస్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వైరా నియోజవర్గం కోఆర్డినేటర్‌గా షేక్ గౌసుద్దీన్



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లిమార్చి15)బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కారేపల్లికి చెందిన మాజీ వార్డు సభ్యుడు ఎస్.కే.గౌసుద్దీన్ నియామకం అయ్యారు. గౌసుద్దీన్ నియామక పత్రాన్ని శనివారం బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ నుండి అందుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్నా లాల్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయటం లో సోషల్ మీడియా అవశ్యకత చాలా విలువైనదన్నారు.పార్టీ కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. వైరా నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ గా నియమితులైన గౌసుద్దీన్ ను కారేపల్లి, వైరా, కొనిజర్ల,ఏన్కూరు, జూలూరుపాడు మండలాలకు చెందిన బి ఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అభినందించారు.

## బిజెపి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీని అనగదొక్కేందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

**మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్**



వైరాసూర్యమేజర్ న్యూస్: ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ వైరా కొనిజర్ల ఏన్కూర్ మండలాల్లో ఎమ్మెల్సీ కవిత అరెస్టు నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బానోత్ మదన్లాల్ మాట్లాడుతూ కేంద్రంలో వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీ నీ అనగ దొక్కేందుకు పార్టీ నేతలపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బం దులకు గురి చేస్తుందని విమర్శించారు ఎమ్మెల్సీ కవిత పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం సిగ్గుచేటని విమర్శించారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంవత్సరం పూర్తయిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి మార్చి 16) తెలంగాణ ప్రభుత్వంలోని ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టి పాదయాత్ర దిగ్విజేయంగా సంవత్సరం గడిచింది. అప్పటి ప్రతిపక్ష నేతగా, ఇప్పుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కచేపట్టిన చారిత్రాత్మక యాత్ర పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు శనివారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ.డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పేరుతో నాటి కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత హోదాలో చేపట్టిన పాదయాత్రకు నేటితో ఏడాది పూర్తయింది.గతేడాది మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరి గ్రామం నుంచి పాదయాత్రను చేపట్టారు.రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ క్యాడర్ను కదిలించి అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేపట్టిన పాదయాత్ర 109 రోజులు పాటు1364 కిలోమీటర్లుసాగింది.ఈ సందర్భంగా పాదయాత్ర మొదటి రోజు నుండి ముగింపు సభలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరిక వరకు జరిగిన విషయాలను గుర్తించుకుంటూ మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,ఎస్సీ సెల్ మండల నాయకులు మేదరి టోనీ,సొసైటీ డైరెక్టర్ హీరాలాల్,ఎస్టీ సెల్ నాయకులు గోపాల్ నాయక్,మైనారిటీ జిల్లా నాయకులు జానీ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు భీముడు,సీనియర్ నాయకులు షర్పు వీరభద్రం,చాంద్ పాషా,యువ నాయకుడు తురక అనిల్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించిన నేతలు

**జయంతి శుభాకాంక్షలు తెలియపరిచిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**




కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (16) : ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం రాజకీయ కమిటీ మాజీ చైర్మన్ పసుమర్తి చంద్రరావు నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకుని ,హైదరాబాద్ ,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ,కార్యాలయంలో గల పొట్టి శ్రీ రాములు విగ్రహాన్ని కి తొలుత పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అందులో భాగంగా చంద్రరావు మాట్లాడుతూ , భాషా సంయుక్త రాష్ట్రాలనుండి ,మద్రాస్ నుండి ప్రత్యేక తెలుగు వారి కోసం నుండి ఆంధ్రరాష్ట్రం కొరకు 53 రోజుల ఆమరణ నిరాహార దీక్ష భూని, అసువులు బాపి ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కు కృషి చేసి అసువులు బాపిన మహానుభావుడు శ్రీరాములని కొనియాడారు. ఒక్క ఆర్యవైశ్యులకే కాక, దళితులకు దేవాలయంలో ప్రవేశానికి పోరాడి దేవాలయంలోకి ప్రవేశం కల్పించారని ,కేవలం ఆర్యవైశ్య నాయకుడు కాకుండా అన్ని వర్గాల నాయకులు గా గుర్తించాలని ,అలాగే శ్రీ పొట్టి శ్రీరాములం కి భారతరత్న గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ,కోశాధికారి కొండేల మల్లికార్జున్ , ఉపాధ్యక్షులు ,ఆగిరి వేంకటేష్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ రేణికుంట్ల గణేష్ గుప్తా ,మహిళా విభాగం కోశాధికారి కల్వ సుజాత తదితర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణప్రసాద్ పాఠశాలకు డిజిటల్ టీవీ అందజేసిన ఎన్.ఆర్.ఐ ఫౌండేషన్



ఖమ్మం సూర్య బ్యూరో : విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యాలను కలిగే విద్యనందించాలనే లక్ష్యంతో పోలీస్ హెడ్ క్వార్టర్స్ అవరణలో కొనసాగుతున్న శ్రీ కృష్ణప్రసాద్ మెమోరియల్ సంక్షేమ పాఠశాలకు జిల్లా ఎన్.ఆర్.ఐ ఫౌండేషన్ సౌజన్యంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపల్ కు వితరణగా డిజిటల్ టీవీ ని అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవాలో తమవంతు పాత్ర పోషిస్తున్న జిల్లా ఎన్.ఆర్.ఐ ఫౌండేషన్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు, జిల్లా ఎన్.ఆర్.ఐ ఫౌండేషన్ పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా వైరాలో దర్నా మరియు దిష్టి బొమ్మ దహనం



**వైరాసూర్యమేజర్ న్యూస్:** బి ఆర్ యస్ పార్టీ ఎంఎల్సి శ్రీమతి కల్వకుంట్ల కవిత అక్రమ కేసులు,అక్రమ అరెస్టులకి వ్యతిరేకంగా శనివారము వైరా పట్టణంలో నియోజకవర్గ కేంద్రంలో మాజీ శాసనసభ్యులుబాణోత్ మదన్ లాల్ నాయకత్వంలో , మండల పార్టీ ,పట్టణ పార్టీ నాయకత్వం తో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ,ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించి అక్రమ కేసులు పెట్టడం ప్రజల గొంతును నొక్కటం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలపై అరాచక పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం శ్రీమతి కవిత గారి అరెస్టు ప్రజా వ్యతిరేకమని ,చట్టాలకు వ్యతిరేకమని అటువంటి నిరంకుశ పాలన అంతం కావాలని , శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు పట్ల ఇలాంటి తప్పుడు కేసులు సరికావని వెంటనే ఇలాంటి కేసులు విరమించుకొని వెంటనే విడుదల చేయాలని అలాగే ఈ ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ బి ఆర్ యస్ పార్టీ మండల మరియు పట్టణ కమిటీలు ఆధ్వర్యంలోవైరా నియోజకవర్గ కేంద్రం లో ధర్నా నిర్వహించి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మల దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు పట్టణ అధ్యక్షులు మద్దెల రవి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లపాటి సీతారాములు జిల్లాదిశా కమిటీ సభ్యులు శ్రీ కట్టా కృష్ణార్జున రావ్ , జడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్,వివిధ మండలాలు గ్రామాల నుంచి గౌరవ మాజీ సర్పంచులు గౌరవ ఎంపీటీసీలు కౌన్సిలర్స్ వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు రాబోయే రోజులలో ప్రజలే అంతం చేస్తారని, చేయాలని ప్రజలే బుద్ధి చెబుతారని తెలియజేయడం జరిగింది.

# పాలిక ఐలయ్యకు నివాళ్ళు అర్పించిన నాయకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి16)కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలిక ఐలయ్య సంస్మరణ కార్యక్రమం శనివారం కారేపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీ ల నాయకులు హాజరై ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజుద్దీన్,గడ్డం వెంకటేశ్వర్లు,ధరావత్ భద్రునాయక్, భూక్య బాలు,గుగులోతు వీరన్న, పిల్లలమర్రి లక్ష్మణ్,సన్నీ,పొక్కిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని రోజుకూలీ రూ.600 లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.పెనుబల్లి మండలం పాత కుప్పనగుంట్ల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర%శీ% లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వము ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు గత సంవత్సరం చేసిన డబ్బులు కూడా ఇప్పటికి రాకపోవడం శోచనీయం అన్నారు.ఉపాధి హామీ కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ.600 చెల్లించాలని 200 రోజుల పని దినాలు కల్పించాలని అన్నారు. గాయం తిరుపతిరావు మాట్లాడుతూ ఉపాధి కూలీ డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వరదబోయిన శీను, నూనె శ్రీహరి, అంబోజు మరియమ్మ, మామిడి రాజేశ్వరి, రాయల కృష్ణవేణి, పరకాల రాధా, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం : ఎంఈఓ ఎం ప్రభాకర్



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** ఈనెల 18 నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఈనెల 18 నుంచి వచ్చే ఏప్రిల్ 1వ తేదీ వరకు మండలంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 959 మంది రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, ఇందుకోసం 05 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1టివిఎం స్కూల్లో (200 మంది, )2.జిహెచ్ఎస్ సిపిఎస్ (190 మంది) 3జడ్పీ జిహెచ్ఎస్ (160 మంది )4.జెడ్ పి ఎస్ ఎస్ హరిజనవాడ (143 పంది) 5జిహెచ్ఎస్ సిరిపురం (266 మంది) విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఉంటారని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయి పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధికారులు పరీక్షా సమయాల్లో సంబంధిత పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలు, మండల ప్రధాన కార్యాలయ సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి వసతితో పాటు 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పోలీసు బందోబస్తుతో పరీక్షలు పూర్తయ్యాక ప్రశ్నాపత్రాలను తరలించనున్నట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మందులతో వైద్య సదుపాయాలు ఉంచనున్నట్లు అలాగే అన్ని పరీక్షా కేంద్రాలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు

## హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ హై స్కూల్ ద్వితీయ వార్షికోత్సవం

**ముఖ్య అతిథులుగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి సమీపంలో ఉన్న హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ హై స్కూల్ ద్వితీయ వార్షికోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,డాక్టర్ యలమంచిలి రవీంద్రనాధ్,కవి,ఫెమా ప్రెసిడెంట్ మువ్వా శ్రీనివాసరావు,హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్,హార్వెస్ట్ స్కూల్ ప్రిన్సిపల్ ఆర్.పార్వతి రెడ్డి అటెండయ్యారు. తొలుత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్టూడెంట్స్ ను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు.రూరల్ ప్రాంతాభివృద్ధికి కార్పొరేట్ స్కూల్స్ కు ఏమాత్రం తగ్గకుండా స్ప్రింగ్ లీఫ్ హై స్కూల్ ను ఏర్పాటు చేయడం పట్ల హార్వెస్ట్ మేనేజ్మెంట్ కు మంత్రి అభినందనలు తెలియజేశారు.అనంతరం పి.రవి మారుత్ మాట్లాడారు. ఒత్తిడి లేని విద్యను అందిస్తూ,బాల్యానికి భరోసా కల్పించడమే హార్వెస్ట్ విద్యాసంస్థల అభిమతమని స్పష్టం చేశారు.వార్షికోత్సవం లో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాజన్,ప్రీతీ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# జె.యన్.టి.యు. ఫలితాలలలో యస్.బి.ఐ.టి. ప్రభంజనం



జె.యన్.టి.యు ఇటీవల విడుదల చేసిన మొదటి సంవత్సరం ఫలితాలలో స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు అని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. యూనివర్శిటీ స్థాయిలో తమ విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించడం తమకు గర్వకారణం అని వారు అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లాలోనే తమ విద్యార్థులు 9.50 యస్.జి.పి.ఏ తో అగ్రగామిగా నిలిచారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్టాండెంట్ డాఎం జి. ధాత్రి తెలిపారు. సి.యస్.ఈ. తో పాటుగా ఈ.సి.ఈ., సి.యస్.యమ్.సి.యస్.డి. విభాగాలలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించారని వారు తెలిపారు. ప్రతిభ కనబరచిన వారిలో సి.యస్.యమ్. నుండి యం. హరిణి 9.50, సి.హెచ్. కళ్యాణి 9.35, పి. స్వాతి, టి. నాగ త్రిశూలా చారి 9.05 తో ముందుడగా, సి.యస్.ఈ. నుండి ఆర్. సౌజన్య 9.25, ఏ. యామిని, జి. లోహితా రెడ్డి, కె. భార్గవీ సత్యశ్రీ, యస్.కె. అర్షద్ 9.05 సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాఎం జి. రాజ్కుమార్ తెలిపారు. ఇవే కాకుండ ఈ.సి.ఈ. నుంచి యస్.కె. షాహనాజ్ 9.0 తో పాటుగా ఇంకా ఎందరో విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారని వారు తెలిపారు. ఈ సందర్భంగా విభాగ అధిపతి టి. గంగాధర్, అధ్యాపకులను, విద్యార్థులను వారు అభినందించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా తాము జిల్లాలో అగ్రగామిగా నిలిచామని ఇది తమ పై మరింత భాధ్యతను పెంచిందని వారు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా॥ జె. రవీంద్రబాబు. డా॥ యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి లు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బైక్ రైడింగ్, ఈవ్ టీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు

## మైనర్ బాలురులకు కౌన్సెలింగ్

## వి ఎం బంజర్ ఎస్సై కే. వెంకటేష్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** వియ్యం బంజర ఎస్సై కే వెంకటేష్ టీనేజ్ యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. స్కూలు కాలేజీల వద్ద ఆడపిల్లలతో అసభ్యంగా ప్రవర్తించిన ఈవ్ టీజింగ్ కి పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్ బాలురు బైకులు నడిపడం నేరమని తెలిపారు. పాఠశాలలు, కళాశాల వద్ద మైనర్ యువకులు ఈవ్ టీజింగ్ కి పాల్పడుతూ బైక్లను అతివేగంగా నడుపుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. పోలీసు వారు అన్ని వ్యవహారాలు గమనిస్తారని అట్టి వారిపై కేసులు నమోదు అయితే భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. బాలికలు బాలురు యువతీ యువకులు చట్టపరమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని పోలీసులు హెచ్చరికలను పాటించాలని సూచించారు. ఇకపై బైక్ రైడింగ్, ఈవ్ టీజింగ్ వ్యవహారాలపై నిఘా ఉంటుందని పోకిరిల ఆటలు ఇక చెల్లవని హెచ్చరిస్తూ బాలురకు యువకులకు ఎస్సై కే వెంకటేష్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వియం బంజర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని, మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి అహింస ద్వారా రాష్ట్ర అవతరణ చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు, కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, మహిళా నాయకురాలు బోడ పద్మ, ఆర్యవైశ్య నాయకులు జంగాల శ్రీనివాసరావు, వనమా శ్రీనివాసరావు, దారా ప్రదీప్, చిట్లూరి నారాయణ గుప్తా, కంచర్ల శేషగిరిరావు, సునీల్, కృష్ణారావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, తేజమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన గోడ పత్రికలు, కరపత్రాలను శనివారం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగాలని, బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు. అన్నపురెడ్డిపల్లి గ్రామాన్ని టెంపుల్ సిటీ (పర్యాటక కేంద్రం) గా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయటమే ముఖ్య లక్షమన్నారు. నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హరి హరి క్షేత్ర ఉత్సవ కమిటీ అధ్యక్షులు వనమా గాంధీ, గ్రామ పెద్దలు పర్సా వెంకటేశ్వరావు, మహిళాలు బోడ పద్మ, రుంజా బుచ్చమ్మ, ఉత్సవ కమిటీ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన ఐలపోగు జగదీష్ (19) ప్రేమ విఫలం కావడంతో మనస్థాపానికి గురై ఇంటిలో చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులుపోలీసులకు సమాచారం తెలియజేయగా ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని శవ పరీక్షకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అశోక్ తెలియజేశారు.



# టెన్త్ పరీక్షలకు సన్నద్ధం..

### పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో 249 మంది విద్యార్థులు మార్చి 18 నుండి 27 వరకు పరీక్షలు రాయనున్నారు. బాలురు 108, బాలికలు 141 మంది హాజరుకానున్నారు. తెలుగు 68, ఇంగ్లీష్ మీడియం 181 మంది ఉన్నారు. పరీక్షా కేంద్రాలకు ఇద్దరు చీఫ్ సూపరెంటెంట్, ఇద్దరు డిపార్ట్మెంట్ అధికారులు, 16 మంది ఇన్విజిలేటర్స్, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్ ను నియమించారు.మండల కేంద్రంలోని రెండు పరీక్ష కేంద్రాలను శనివారం తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందుల కలక్కుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

## హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు

### - ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని నెల్లిపాక బంజర రాళ్లవాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణం పనులను శనివారంపినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు . బ్రిడ్జి నిర్మాణం కోసం డి.ఎం.ఎఫ్.టి. నిధుల నుండి సుమారు రూ 3కోట్ల 80 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ వంతెన నిర్మాణం చేయటం వల్ల ఈ ప్రాంతంలో సుమారు 3 ఎకరాల వ్యవసాయ భూములు కలిగి ఉన్న రైతులకు సరియైన రహదారి లేకపోవడం, గోదావరి పరివాహక ప్రాంతం కావడం వల్ల రైతులకు రాకపోకలు లేక ఎంతో కాలం నుండి ఉన్నటువంటి సమస్య నెరవేరిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, స్థానిక ఎంపీటీసీ గాదె జయ, నెల్లిపాక పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,కమటం నరేష్ జిల్లా కోఆప్షన్ ఎండి షరీఫుద్దీన్, మండల కోఆప్షన్ ఎస్కే ఖదీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరిగంటి బిక్షమయ్య, ఆర్అండ్‌బి. డిఈ. వెంకటేశ్వర్లు, ఏఈ రాంబాబు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా చంద్రశేఖర్ బాధ్యత స్వీకరణ




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా సిహెచ్ చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించే ఎస్ఐ షాహిన విఆర్ కు బదిలీ పై వెళ్లారు. పాల్వంచ టౌన్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న తన్ను అన్నపురెడ్డిపల్లి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఇక్కడ బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్య తీసుకుంటామని, యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని మర్రిగూడెం అంగన్వాడి కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాజలం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పులు చేయించుకోవాలని సూచించారు. ముర్రుపాలు ప్రాధాన్యత, పోషక విలువలు కలిగిన పౌష్టిక ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రమాదేవి, సిబ్బంది రాజమ్మ, గర్భిణీల బంధువులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు విడుదల చేయాలి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజులు దాటిన రైతుబంధు వేయలేదని, దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని , వెంటనే రైతుబంధు ప్రభుత్వం రైతుల ఖాతాలో వేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని శనివారం డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సమస్యలు తీరుతాయని, గత పాలనకు చరమగీతం పాడి, కొత్త ప్రభుత్వాన్ని ఎంచుకుంటే ,రైతులకు ఇప్పటివరకు రైతుల ఊసే లేదన్నారు. ఎకరం ఉన్న వారికే రైతుబంధు వేశారని ఐదు ఎకరాలకు 10 ఎకరాలకు అంటూ కాలయాపన చేస్తూ రైతుబంధు వేయలేదని వారన్నారు. బ్యాంకు అధికారులు రైతులు తీసుకున్న రుణం తిరిగి కట్టమని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రైతుల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల వచ్చిన తుఫానులతో నష్టపోయిన రైతులు రుణాలు కట్టే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం రైతుల కు ఇచ్చిన హామీ ఏదైతే ఉందో హామీ నిలబెట్టుకోవాలని, రుణమాఫీ చేయాలన్నారు.గతంలో రైతులకు ఇచ్చిన సబ్సిడీ ఏదైతే ఉందో సబ్సిడీ పరంగానే ఎరువులు వ్యవసాయ సామాగ్రిని ఇవ్వాలన్నారు . రైతుల సమస్యలు పరిష్కరించని ఎడల దశల వారి పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కవిత అరెస్టు అప్రజాస్వామికం



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ ఉద్యమ నాయకురాలు, ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితను కుట్రపూరితంగా ఈడి అధికారులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ నాయకులు భారత రాంబాబు పేర్కొన్నారు. కవిత అక్రమ అరెస్ట్ ఖండిస్తూ బిఆర్ఎస్ తలపెట్టిన బందును శనివారం మండల కేంద్రంలో నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలుపుతూ బిజెపి పార్టీ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళా హక్కులను కాలరాస్తూ, రాజకీయ లబ్ధి కోసం కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తూరి వెంకటేశ్వరావు, పెద్దగుండ్ల పుల్లారావు, సున్నం చిరంజీవి, చల్లా రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, అప్పారావు, పానుగంటి రాఘవులు, మిరియాల కృష్ణ, సిరికొండ సుధాకర్, ముదిగొండ కృష్ణ, పింగిలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో కెసిఆర్ కుటుంబాన్ని భయపెట్టలేరు - మాజీ ఎమ్మెల్యే వనమా

-ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా భారీ నిరసన





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– అక్రమ అరెస్టులతో కెసిఆర్ కుటుంబాన్ని భయపెట్టలేరని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో కొత్తగూడెం లోని బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్ద శనివారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేసి నిరసన వ్యక్తిత్వం చేసారు. అనంతరం వనమా మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కవితకు బిఆర్ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటామన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, లక్ష్మీదేవి పల్లి ఎంపీపీ బుక్య సోనా, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, ఎంపీటీసీ కొల్లు పద్మ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు అనుదీప్, మాజీ గ్రంథాలయ కమిటీ సభ్యులు మోరే భాస్కర్, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ (సంపు), బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూసుఫ్, నవతన్, క్లాసిక్ దుర్గ, రతన్ నాయక్, మోతి, తొగర రాజశేఖర్, రాజేంద్రప్రసాద్, దుర్గేష్, హుస్సేన్, దూడల కిరణ్, జానీ, సింధు, గౌస్, మజీద్, రాజేందర్, పెయింటర్ రాజేష్, హమీద్, హైమద్, పిల్లి కుమార్, తలుగు అశోక్, చుంచుపల్లి మండల యూత్ అధ్యక్షులు కన్నీ, పూర్ణ, బాచి, అరుణ్, కరాటే శీను, శివ, నరేందర్, శీను, నున్నా వెంకన్న, శీను, లాలు, శంకర్, కొయ్యాడ శీను, శ్రీకాంత్, లంబడి శీను, నగేష్, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు ను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ప్రదర్శన

**-కవిత అరెస్టు రాజకీయ ప్రేరేపితం కక్షపూరితం.**
**- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, దిండిగల రాజేందర్.**





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఎమ్మెల్సీ కవిత అరెస్టు రాజకీయ ప్రేరేపితంతో పాటు కక్షపూరితమైన చర్యఅని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే లోక్ సభ ఎన్నికల ముందు రాజకీయ సీరియల్ ని తలపించేలా అన్యాయంగా అక్రమంగా సుప్రీంకోర్టులో కేసు పెండింగ్లో ఉండగానే ఎమ్మెల్సీ కవితను ఈడి అరెస్టు చేసిందని ఆరోపించారు. అనేక రోజులుగ విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడి తీరా లోక్ సభ ఎన్నికల ముందు అకారణంగా అరెస్టు చేయడం రాజకీయ కక్షల కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని దుయ్యబట్టారు. మోడీ దర్యాప్త సంస్థలు గా ఉన్న ఈడి, సిబిఐ లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నడుపుతుందా లేక అవి స్వతంత్ర సంస్థలా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును న్యాయపరంగా ఎదుర్కొంటామని దీనిని యావత్ బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలియజేశారు. మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు దిండిగల రాజేందర్ మాట్లాడుతూ మాది పోరాడే గుణమున్న పార్టీ అని ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే ఉద్యమం నుంచి అని ఆయన గుర్తు చేశారు. దాదాపు 14 సంవత్సరాల కాలంగా ఈడి సీబీఐ దర్యాప్తుల పేరుతో కనీసం ఒకమహిళ అని కూడా చూడకుండా ఎమ్మెల్సీ కవితను వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. సుప్రీం కోర్టులో పిటిషన్ విచారణను ఈడీ పట్టించుకోదా అని ప్రశ్నించారు. తీర్పు వచ్చేదాకా ఇలాంటి చర్యలు ఉండవని ఇడి హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా అక్కడకు ముందు మోడీ దర్యాప్తు సంస్థలు గా ఉన్న ఈడీ, సీబీఐ వస్తాయని ఆ తర్వాత మోడీ వస్తాడని దిండిగల రాజేందర్ అన్నారు. ఇటువంటి చర్యలకు బెదిరేది లేదని ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్లు 11వ వార్డు కౌన్సిలర్ జెకె శీను, 2వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, 12వ వార్డు కౌన్సిలర్ సిలివేరి అనిత, 13 వార్డు కౌన్సిలర్ కడగంచి పద్మ, 24 వార్డ్ కౌన్సిలర్ వాంగుడోత్ తార, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, పట్టణ మహిళా నాయకులు,కొక్కు సరిత,గండ్రాతి చంద్రావతి, తెలంగాణ ఉద్యమ నాయకులు, ఎర్రవల్లి కృష్ణయ్య,పి వి కృష్ణారావు, లాల్ సింగ్, జబ్బార్, గిన్నారపు, రాజేష్, రాచపల్లి శ్రీను,వంగ సునీల్, కడగంచి వీరస్వామి, మున్నాఫ్, సిహెచ్ రమేష్,రాజు, సర్దార్, హరి ప్రసాద్, చాంద్ పాషా, సనా రాజేష్, పాలడుగు రాజశేఖర్, బానోత్ సామి నాయక్, నెమలి నిఖిల్, తుంగపల్లి మహేష్,కుక్క రాము,ఈదుల ముత్తయ్య, లలిత్ పాసి, స్వామి,విక్కీ,మామిడి శివ, బిఎస్ఆర్,అంజి, మహేష్(చిన్నారి), అఇంతియాజ్, సాతాల హరికృష్ణ, చీమల సత్యనారాయణ, లక్ష్మీ నరసయ్య, మునిగంటి శివ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో 73 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను తహసీల్దార్ ఇమ్మానియేల్, ఎంపీపీ ముక్తి సత్యం, జడ్పీటీసీ వాగబోయిన రామక్క, ఎంపీటీసీలు కల్తి కృష్ణారావు, పరిశక పద్మ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు నాగేశ్వరరావు, జోగయ్య, గుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఏఏ పట్ల ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

**-మైనారిటీ జిల్లా అద్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా తీసుకువచ్చిన వివాదాస్పద పౌరసత్వ (సవరణ) చట్టం–2019 పట్ల తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తమ వైఖరిని స్పష్టం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్రం తీసుకువచ్చిన ఈ చట్టంతో దేశ సమగ్రతకు విఘాతం కలుగుతుందని, ఇప్పటికే జాతీయ స్థాయిలో పలు వామ పక్ష పార్టీలు దుయ్యబట్టాయన్నారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా 2019లోనే దేశ వ్యాప్తంగా ఆందోళనలు, ఘర్షణలు జరిగాయని ముస్లీంలనే లక్ష్యంగా చేసుకుని, లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఆఘమేఘాల మీద ఒక ప్రక్క చట్టాన్ని తీసుకురావటంతో పాటు, మరో ప్రక్క ముస్లీంలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, దేశంలోని 18 కోట్ల ముస్లీంలు నిశ్చింతగా ఉండవచ్చని కేంద్ర హోంశాఖ సూచించటం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రావాలని ఆకాంక్షించి న ముస్లింలు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకు పట్టం కట్టారని కావున తెలంగాణలో సిఏఏ చట్టాన్ని వ్యతిరేకిస్తూ, అమలు కాకుండా క్యాబినెట్ లో తీర్మానం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

## భూ వివాదం సంఘటనలో ఒకరిపై కేసు నమోదు.

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని ఆకినెపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో 292/అ మింజువాలె శుక్రవారం జరిగిన భూ వివాదంలో తన భర్త యాకంబారీశ్వరరావు పై తల పై దాడి చేశారని బాధితుడు భార్య దుర్గ పిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారిపై కేసును నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా ఇదే భూ వివాదంలో వేముల భద్రయ్య భార్య వేముల బుచ్చమ్మ పిర్యాదు మేరకు యాకంభారిశ్వరరావు పై కేసును నమోదు చేయడం జరిగిందని స్థానిక యస్ ఐ కిషోర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ వివాదానికి సంబంధించి స్థానిక ఎస్సై కిషోర్ రెడ్డి తెలుపుతూ ఆ భూమి వివాదానికి సంబంధించి బుచ్చమ్మ చీరను యకాంబరీశ్వరరావు లాగి దుర్భాషలాడేరని బుచ్చమ్మ ఫిర్యాదు చేయడంతో యకాంబరీశ్వరరావు పై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే గతంలో ఇదే భూ వివాదంపై యాకాంబరీశ్వరరావు పై రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపారు.



# వైభవంగా బీరప్ప కామరాతి విగ్రహ ప్రతిష్ఠ..

**-కురుమలతో ఆలయం కళకళ..**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో కురుమలు ఆరాధ్య దైవం బీరప్ప కామరాతి విగ్రహ ప్రతిష్ట శనివారం ఎంతో వైభవంగా నిర్వహించారు.గ్రామంలో సుమారు 54 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన పెద్దలు కపిల కామేశ్వరసూర్య నారాయణ ,అన్నపూర్ణ దంపతులు 14 కుంటలు భూమి దానంగా ఇవ్వడంతో అప్పుడు ఆ స్థలంలో చిన్న గుడి నిర్మించుకొని పూజలు చేస్తుండగా ఆ ఆలయం పురాతనమైనది. దింతో కురుమలు అంత కలసి సుమారు రూ 20 లక్షలతో జిల్లాలో ఎక్కడ లేని విధంగా గొర్రెపోట్టెళ్లు, బొమ్మలతో ప్రధాన రహదారి ప్రక్కన ఎంతో సుందరంగా దేవాలయాన్ని నిర్మించారు. అదే గ్రామానికి చెందిన పెద్దలు కపిల సత్య శివ ప్రసాద్, వసంత దంపతులు నూతన ఆలయంలో విగ్రహాలు బహూకరించిన మరోసారి దాతృత్వం చాటుకున్నారు. గత మూడు రోజుల నుండి బీరప్ప, కామారాతి విగ్రహ ప్రతిష్ట సందర్భంగ గ్రామంలో ప్రతి ఇంట్లో బంధువులతోఎంతో సందడిగా మారింది. మూడు రోజులు నుండి నూతన దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలను పూజారులు నిర్వహించి చివరి రోజు విగ్రహ ప్రతిష్ఠ చేసి సుమారు 4000 మందికి అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. ప్రతిష్ట కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వేరువేరుగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత వారిని ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికి దర్శనం అనంతరం శాలువాతో సత్కరించారు. విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.

## గుండాల స్టార్స్ యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించిన ఎంపీటీసీ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – మారుమూల గుండాల మండలం నుండి ఆదివాసి గిరిజన యువతి, యువకులు సామాజిక రుగ్మతలపై ప్రజలకు చైతన్యం కలిగించే విధంగా టెలి ఫిల్ములు తీస్తూ అందరి మన్నలను పొందుతున్న గుండాల స్టార్స్ యూట్యూబ్ ఛానల్ ను సాయనపల్లి ఎంపీటీసీ కల్తీ కృష్ణారావు శనివారం మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ గిరిజన పల్లెల్లో కూడా అసాధారణ ప్రతిభ కలిగిన నటీ, నటులు ఉండటం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల స్టార్స్ యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు, నటీ, నటులు మున్నా, రాంబాబు, వర్షిణి, ప్రశాంత్ ,జగన్, ప్రమోద్, సురేష్, చందు, వంశీ పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ ) –అశ్వాపురం గ్రామ వాస్తవ్యులు పాకా వెంకన్న, జయ దంపతుల కుమారుడు హేమంత్, సంధ్య ల వివాహా వేడుకలో జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు,మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,రాగి అరుణాచారి, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ రాజీపడ్డ కేసులకు చట్టబద్ధత ఉంటుంది

**-ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి.**



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్).లోక్ అదాలతో రాజి పడ్డ కేసులకు చట్టబద్ధత ఉంటుందని జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు.స్థానిక ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్జడ్జ్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ లోక్ అదాలత్కు వచ్చి రాజి చేసుకునే ఇరు వర్గాల పార్టీలు వారి వారి షరతులు లోబడి ఎవరి ఒత్తిడి ప్రోద్బలం లేకుండా మనస్ఫూర్తిగా సంతృప్తిగా రాజీ చేసుకోవచ్చని ఇరు వర్గాలు రాజీ పడ్డ కేసులకు చట్టబద్ధత లభిస్తుందన్నారు. ఒకసారి లోక్అదాలత్లో రాజీ పడినట్లయితే పై కోర్టులకు అప్పీలు చేసుకునే అవకాశం ఉండదని, కక్షిదారులు తమ విలువైన కాలాన్ని, డబ్బుని ఆదా చేసుకోవచ్చని లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే ఒకరు గెలిచి, ఒకరు నష్టపోయినట్లు కాదని ఇరువర్గాల పార్టీలు గెలిచినట్టే అని అన్నారు. గృహహింస,మనోవర్తి, కేసులలో ఏకకాలంలో రాజీ పడినట్లయితే ఇరువర్గాలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందుతార ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్, జనరల్ సెక్రెటరీ ఎస్ .సత్యనారాయణ దొర ,వైస్ ప్రెసిడెంట్ బి. రవికుమార్ నాయక్, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్, ట్రెజరర్ కే. ఉమామహేశ్వరరావు ,ఏపీపీ వేముల రచిత ,సీనియర్ న్యాయవాదులు ఎన్.మల్లికార్జునరావు టీ .ప్రభాకర్, పి .బాలకృష్ణ కొండ నారాయణ, పప్పుల గోపీనాథ్, దంతాల ఆనంద్, ఎస్.కె యం.డి కాసిం, పి.అనిల్ కుమార్, జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు

టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని 9వ మైలు గ్రామంలో పోషణ్ పక్వాడ్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం పోషకాహార మహోత్సవం నిర్వహించారు. సీడీపీఓ తార ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గర్భిణులు, బాలింతలు తల్లులు హాజరయ్యారు.ఈ క్రమంలో పిల్లలతో అన్నప్రాసన, అక్షరా భ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు జరిపించారు. అనంతరం సీడీపీఓ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ్ ప్రోగ్రాం ఈనెల9 నుంచి 23వరకు జరుగుతుందన్నారు. జీరో నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలకు టీబి గురించి, తల్లులకు పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ, వైద్య సిబ్బంది పార్వతీ, వెంకటేశ్వర్లు, అంగన్ వాడీ టీచర్లు సంధ్య రాణి, నిరోజా, రాంబాయి, నాగఫణి, ఆయాలు రాజి, లక్ష్మి, ఏఎన్ఎమ్ లు లక్ష్మి, ఎల్లమ్మ, ఆశ, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



బూర్గంపహాడ్, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరంగా మారాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ముజాహిద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో 33 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ పేదకుటుంబంలో తల్లిదండ్రులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆడబిడ్డలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, డీటీ రాంనరేష్, ఆర్ఐలు నర్సింహారావు, ముత్తయ్య, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ కైపు లక్ష్మినారాయణరెడ్డి, రెవెనూ కార్యాలయ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

# గొత్తికోయ గ్రామానికి కాలినడకన వెళ్లిన జిల్లా సంక్షేమ అధికారి విజేత









లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఈ నెల 9 నుంచి 23 వరకు జరిగే పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో లక్ష్మీదేవి పల్లి మండలంలోని క్రాంతి నగర్ (గొత్తీ కోయ) గ్రామంలో పోషణ పక్కవాడి కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామంలో పౌష్టికాహారం లోపం లేకుండా అందరూ సరైన పోషకాహారం తీసుకోవాలని, చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆడ. మగ వివక్షత లేకుండా అన్ని రంగాలలో ముందుండేలా ప్రీస్కూల్ పిల్లలు మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించిన చిన్నారులకు ప్రీ స్కూల్స్ బుక్స్ ప్రొఫైల్స్ అభివృద్ధి చార్ట్ పిల్లల పర్యవేక్షణ కార్డు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెటీరియల్ చిన్నారులకు మానసికంగా ఆర్థికంగా సాంఘిక స్థాయిని పెంచడానికి దోహదపడుతుందన్నారు. శిశువు పుట్టగానే ముర్రు పాలు పట్టిస్తే పోషకాలు అందుతాయని ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూచించారు. ఆరు నెలలు దాటిన వెంటనే తల్లిపాలతో పాటు అంగన్వాడీలో అందించే బాలమృతం, గుడ్లు, పెట్టాలని చిన్నారులకు పోషకాలు అంది శారీరకంగా ఎదుగుదల చదువుల్లో రాణించడానికి దోహదపడుతుందన్నారు. పోషణ పక్వాడ్లో భాగంగా ప్రభుత్వం అంగన్వాడిలో అందిస్తున్న పోషకాహారాలను వినియోగించుకోవాలని సూచించారు .అనంతరం దాతల సహాయంతో అంగన్వాడి కేంద్ర పిల్లలకు అందించిన టీ షర్టులను అందజేసి గర్భాని స్త్రీలకు సీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సిడిపిఓ కనకదుర్గ , సెక్టర్ సూపర్వైజర్ అశోక కుమారి, వెంకటరమణ అంగన్వాడీ టీచర్ జ్యోతి, రమాదేవి, గర్భని బాలింతలు ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళి



అశ్వారావుపేట, సూర్య(మేజర్ న్యూస్)-అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ల ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. శనివారం స్థానికంగా గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జల్లిపల్లి లోకనాథ్ గుప్త, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్య సంఘ నాయకులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, గుడివాడ కృష్ణ, కంచర్ల రామారావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, శీమకుర్తి సుబ్బారావు, సమయమంతుల మహేశ్వరరావు, దారా పుల్లారావు, చందు, దూబగుంట్ల శ్రీను, సత్యవరపు బాలయ్య, ముత్తా సుమాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట బస్టాండ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

### -బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలని సూచన





అశ్వారావుపేట, సూర్య(మేజర్ న్యూస్)- మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ఆర్‌టిసి బస్టాండ్‌ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. బస్టాండ్ ఆవరణను, ఇతర పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణం పరిశుభ్రంగా ఉండాలని, ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా వసతులు కల్పించాలని ఆర్‌టిసి కంట్రోలింగ్ సూపర్‌వైజర్ సునీతకు తగు సూచనలు చేశారు. త్వరలోనే మినీ డిపోగా మార్చడానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరంభీమ్ ఆదివాసీ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



అశ్వారావుపేట, సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొమరంభీమ్ ఆదివాసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం పట్ల ఆదివాసీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేటలో కొమరంభీమ్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కొమరం భీమ్ ఫొటోలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్పొరేషన్ ఏర్పాటుతో తరతరాల నుండి విద్య, వైద్యం కోసం ఎదురుచూస్తున్న పేద, మధ్య తరగతి ఆదివాసీ కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్పొరేషన్ పటిష్టంగా ఏర్పాటు జరిగి తరతరాలకు ఉపయోగ పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుజ్జ సంకుర్‌రావు, కుంజా శ్రీను, కోర్స శ్రీను, ధర్ముల వెంకటేష్, సూర్య ప్రకాష్, ఆరెం ప్రశాంత్, మడివి వీర్రాజు, మహేశ్వరరావు, కొమర రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ



అశ్వాపురం,సూర్య (మేజర్‌న్యూస్ ) -మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీకి చెందిన ఐలపొంగు జగదీష్ అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం అకాల మరణం చెందారు. కాగా విషయం తెలుసుకున్న ఎంపీపీ ముత్తినేని సుజాత వారి పార్దీవ దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పిఒంచిన వారిలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే ఖదీర్, వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

## సోంపల్లిలో పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ఎన్నిక



బూర్గంపహాడ్, సూర్య( మేజర్ న్యూస్)- మండల పరిధిలోని సోంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం మోహన్ అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాల నూతన కమిటీకి శనివారం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో చైర్మన్ తోకల అనిత, ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ పదవీకాలం రెండేళ్ల వరకు ఉంటుందని, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, మధ్యాహ్న భోజనం అమలు, యూనిఫాం కుట్టించడం, విద్యార్థుల హాజరుశాతం పెంచడం తదితర పనులు ఈ కమిటీ పర్యవేక్షణలో ఉంటాయని హెచ్‌ఎం తెలిపారు. కమిటీ కన్వీనర్ గా పాఠశాల హెచ్‌ఎం వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పండగ రాములు, గాదె నర్సిరెడ్డి, బాగి వెంకట్రావు, నస్కూరి లక్ష్మీనారాయణ, బర్ల అచ్చయ్య ,చారగండ్ల రామారావు పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, రవి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు డిఎస్‌పి సన్మానించిన ఎంపీపీ




టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- ఇల్లందు డిఎస్‌పి ఎన్. చంద్రభానును టేకులపల్లి ఎంపీపీ భూక్యా రాధా శనివారం ఇల్లందులోని డిఎస్‌పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ డిఎస్‌పిని పూల బొకే ఇచ్చి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూక్యా సైదులు, బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకంలో సాంకేతిక పద్ధతులు ఉపయోగించాలి..

**-మత్స్య రైతులకు విజయవంతంగా ముగిసిన మూడు రోజులు శిక్షణ కార్యక్రమం....**

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**






మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న ఆక్వాకల్చర్ ఉత్పత్తి వ్యవస్థలలో అధునాతన సాంకేతికతలు అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ, రోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రికొత్తగూడెం, కామారెడ్డి నల్లగొండ జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి, ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచురియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఆర్. సీతాపూర్, వరలకేముండి, గజపతి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం మాట్లాడుతూ, మత్స్య పరిశోధన స్థానం వారు "అధునాతన సాంకేతిక పద్ధతుల్లో చేపల పెంపకం" అను అంశంపై కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రైతులందరూ సద్వినియోగ పరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని మంచి చేప పిల్లల చేపల ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడంలో సహకరిస్తారని తెలిపారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త హెడ్ మాట్లాడుతూ, ఈ అధునాతన చేపల పెంపక విధానాలైనా బయోఫ్లాక్, ఆక్వా ఫోనిక్స్, రీసెర్కులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్, కేజ్ కల్చర్ పెన్ కల్చర్ ద్వారా రైతులు మరింత ఆర్థికంగా బలోపేతం కాగలరని తెలిపారు.పి. శాంతన్న, మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ, "బయో ఫ్లాక్ మరియు స్మార్ట్ ఆక్వాకల్చర్ అను అడ్వాన్స్ పద్ధతుల్లో చేపల పెంపకం, వాటి ప్రాముఖ్యత లాభనష్టాల గురించి ఆక్వా రైతులకు సంక్షిప్తంగా వివరించారు. బి.రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ ,"రీ సర్కులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్"లో చేపల పెంపకానికి కావలసిన నీటి నాణ్యత ప్రమాణాలు, పెంపకానికి అనువైన చేపల జాతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు లాభనష్టాల గురించి మత్స్య గోరైతులకు క్లుప్తంగా వివరించారు. చివరిగా మత్స్య రైతులకు ప్రశంస పత్రాలను అందజేశారు.

# నవ్యకు నివాళులర్పిస్తున్న జర్నలిస్టు సంఘ నాయకులు

**-పాత్రికేయులు ప్రసాదరావును పరమశించి**

**-కూతురు నవ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న**

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



సీనియర్ పాత్రికేయులు నేలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నవభూమి పత్రిక రిపోర్టర్ బైరం ప్రసాదరావు కూతురు నవ్య(29) శనివారం మృతి చెందారు.ఆమె గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య,నేలకొండపల్లి మండలం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు అత్తలూరి హనుమంతరావు,గౌరవ సలహాదారుడు కొల్లి హరీష్ బాబు,అధ్యక్షుడు దేగల వెంకటేశ్వరరావు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నవ్య భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో నెలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి ఎల్లుట్ల సైదులు, కమిటీ సభ్యులు మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, మామిడి వెంకన్న,కోలేటి నారాయణ,కందికొండ శ్రీనివాస్,ఎన్ డి దానకర్ణ, కసరబోయిన వెంకటేశ్వర్లు, వివిధ పత్రిక,చానల్స్ రిపోర్టర్లు,బిఆర్ఎస్ నాయకులు నేలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి,లింగం ఎలమంద, దాసరి ఉదయ్,మాల మహానాడు నాయకులు స్వామినాథం తదితరులు ఉన్నారు.

# స్పోర్ట్స్ స్కూలుకు ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు ఎంపిక

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలోని ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు బోయినపల్లి స్పోర్ట్స్ కి ఎంపికయ్యారు. విద్యా సంవత్సరం పూర్తి కాకముందే విద్యార్థులు సెంట్రల్ సైనిక్ స్కూల్, గిరిజన స్పోర్ట్స్ స్కూల్స్ లలో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ దాసరి రమేష్ తెలిపారు.మార్చి 5 వ తారీఖున ఉసిరికాయల పల్లి లో జరిగిన జోనల్ స్థాయి ఎంపికలలో ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు ఇద్దరు బానోత్ దీపక్,మని, అజ్మీర సోనాక్షి లు ఈ నెల 19 వ తారీఖున హైదరాబాద్ లో జరగబోయే వాటర్ స్పోర్ట్స్ స్కూల్, బోయినపల్లి ఎంపిక అయ్యారని మరో 5 గురు విద్యార్థులు సోనాక్షి, దీపక్ మని, మాలోత్ శశి, సహస్ర నందు, సాత్విక్ లు ఈ నెల 26 వ తేదీన కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక అయ్యారని తెలిపారు.అదే విధంగా కోరుకొండ సైనిక్ స్కూల్ లో ప్రవేశాల కై విజయవాడ లో జరిగిన రాత పరీక్షలో 8 మంది విద్యార్థులు అర్హత సాధించి తదుపరి కౌన్సిలింగ్, మెడికల్ పరీక్షకు హాజరు అవుతారు అని తెలిపారు. శనివారం నాడు పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను సన్మానించి తదుపరి జరగబోయే పరీక్షలలో మంచి మార్కులతో సీట్లు సాధించాలని ప్రిన్సిపాల్ దాసరి రమేష్, కరెస్పాండంట్ రామకృష్ణ విద్యార్థులకు తెలియజేసారు.

# 18నుంచి పది పరీక్షలు...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 4 గు కేంద్రాలలో అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల విద్యాధికారి ఎం.శ్యామ్ సన్ ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని 706 మంది విద్యార్థులలో ప్రభుత్వ పాఠశాల లో 521మంది, ప్రవేట్ పాఠశాలలో185 విద్యార్థులు హాజరై పరీక్షలు రాస్తున్నరని తెలిపారు. శనివారం నిర్వహించిన ఉన్నతాధికారుల సమికహా సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పలు సూచన్లు,దిశ నిర్దేశం చేశారు. బందో బెస్తు నడుమ పరీక్ష ప్రశ్న పత్రాలు తీసుకుపోవలని సూచించ్చారు .మండలంలోని జిల్లా పరిష్యత్ హై స్కూల్ కొణిజర్లలో 224,తనికెళ్ల 190 సింగరాయుపాలెం లో 127,సేంట్ ఆలోషియస్ పాఠశాలలో 167 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాస్తున్నారని పరీక్ష కేంద్రాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీస్ శాఖ నుండి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# పది విద్యార్థులకు పరీక్ష మెటిరియల్ అందజేత



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని జిల్లా పరిషత్ ఆరెగూడెం పాఠశాల పదో తరగతి విద్యార్థులకు స్థానిక గ్రామ పెద్ద చిలకల భూషయ్య పరీక్ష మెటిరియల్ అందించారు.శనివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు భూషయ్య చేతుల మీదుగా అందించారు.పరీక్ష ప్యాడ్లు, పెన్నులు,పెన్సిల్,స్కేల్,కంబాక్స్ పెట్టెలను దాదాపు రూ.12 వేల విలువైన సామాగ్రి ని అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే మెటిరియల్ ను అందించిన భూషయ్య ను అభినందించారు. విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించి పాఠశాలకు,గ్రామంకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వద్దె యుగంధర్, వద్దె హనుమంతరావు, చంద్రయ్య,రామారావు, రమేష్,వెంకటనారాయణ, ప్రధానోపాధ్యాయులు చలపతిరావు, ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, గోవిందరావు,గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ఫ్యాడ్‌లు పంపిణీ చేసిన

**- మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఎడవల్లి నాగరాజు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని పైనంపల్లి లో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పెన్నులు, ఫ్యాడ్ లు,జామెంట్రీ బాక్స్ లు కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు ఎడవల్లి నాగరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసి అత్యున్నత మార్కులు సాధించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు.ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి అందరికీ మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరుకున్నారు.మంచి చదువులు చదివి మంచి ఉద్యోగంలో స్థిరపడి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతా వాసు,యడవల్లి నాగరాజు,మారగానీ గోవర్ధన్,కోత్తా భద్రయ్య, రెడ్డిమళ్ళ క్రిష్ణ రెడ్డి, షేక్.ఉప్పర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన తుంబూరి దయాకర్ రెడ్డి. మేకల మల్లిబాబు యాదవ్




కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.

కామేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటరు. నీ రు డు నరేష్ ఉమా దంపతుల రెండవ కు మారుడు అన్నప్రాశన వేడు కలలో పాల్గొన్న శ్రీ తంబూరి దయాకర్ రెడ్డి గారు మరియు శ్రీ మేకల మల్లి బాబు యాదవ్, ఎంపిడిఓ రవీందర్, ఎంపివో జీవిఎస్ నారాయణ.మాజీ సర్పంచులు నరసింహ నాయక్, కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయితీల సెక్రటరీలు, బి శేకర్, బండి ఉపేందర్, గుండ్ల సుధాకర్, చిరంజీవి, మంద రవి, గురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

### -ఘనంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫిజిక్స్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు




ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

యస్ ఆర్ అండ్ బి జి యన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫిజిక్స్ విద్యార్థులు,.. ఫ్రెషర్స్ విద్యార్థులకు వెల్ కం పార్టీ, సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పార్టీని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ జకిరుల్లా మాట్లాడుతూ విద్యార్థులు భౌతిక శాస్త్ర మూల సూత్రాలను అధ్యయనం చేసి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర అధ్యాపకులు టి.జీవన్ కుమార్, టి ప్రభాకర్, యం యం లక్ష్మి ,వై రవీందర్ రెడ్డి, ఎన్ శ్రీనివాసరావు, అనురాధ, ప్రోగ్రాం ఆర్గనైజర్లు కె.మహేష్, ఎం.శివకృష్ణ పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ బోనకల్‌లో నిరసన...

### -దిష్టి బొమ్మ దగ్ధం



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రమైన బోనకల్ లో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఖమ్మం రోడ్ లోని బస్టాండ్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే అక్రమ అరెస్టు చేశారని ఆరోపిస్తూ కేంద్రం ప్రభుత్వం వైఖరి నశించాలంటూ, మోదీ డాం డాం అంటూ నినాదాలు చేస్తూ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీను, మాజీ జెడ్పీటీసీ బానోతు కొండా లు మట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీయాలనే కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ అరెస్టు లకు బి ఆర్ ఎస్ పార్టీని దెబ్బతీయాలని ప్రయత్నిస్తే రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత కు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, చల్లి ప్రసాద్, తేళ్లూరి రమేష్, నోముల వేంకటేశ్వర్లు, సీతారాములు,కృష్ణ, గోంగూర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు





కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :

మండలంలోని కూసుమంచి, జీళ్ల చెరువు గ్రామాల్లో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు చేశారు. కూసుమంచి, జీళ్లచెరువు గ్రామాల్లో సీసీ రోడ్ల భూమి పూజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. జీళ్ళచెరువు గ్రామంలో రూ, 65 లక్షల విలువైన 10 సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. జీళ్లచెరువు గ్రామంలో 100 రోజుల ఇందిరమ్మ పాలన ఏర్పడ్డ సందర్భంగాబారీ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,మరి కొద్ది గంటల్లో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాబోతోంది,వేసవికాలంలో నే శంకుస్థాపన చేసిన రోడ్లు పూర్తి చేయాలన్నారు.మీ అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని,రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని,గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందనీ ,ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందనీ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తాం అని త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామనీ,డ్రామా రాజకీయాలు చేస్తున్నారు.ఎన్నికల షెడ్యూల్ వస్తుందని ఇప్పుడు గుర్తుకు వచ్చిందనీ తప్పు చేశారని,ఎన్నికల్లో లాభం పొందాలని కేంద్రంలో అధికారం లో ఉన్న ప్రభుత్వం,మొన్నటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం డ్రామాలడుతున్నాయనీ ,మీ అందరి దీవెనలు ఈ ప్రభుత్వనికి ఉండాలన్నా రు.ఎన్ని కుయుక్తులు పన్నిన మీ కోరికలు నెరవేర్చాడానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ ఇప్పటికే ఆరు గ్యారంటీ లలో ఐదు అమలు చేశామని . కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కట్టుబడి ఉందనీ అన్నారు. ప్రతి ఒక్క అర్హుడుకి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని, రెండవ విడతలో ఖాళీ జాగాతో పాటు ఇల్లు కూడా నిర్మిస్తామని, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిని తానే కాబట్టి అందరికి ఇల్లు వచ్చేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపిటిసి మాదాసు ఉపేందర్,రాయల నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాసరెడ్డి,మద్దినేని.స్వర్ణకుమారి,ఎండి.హాఫిజుద్దీన్, మంకేన. వాసు,జొన్నలగడ్డ.రవికుమార్ , నాగిరెడ్డి రమేష్ రెడ్డి, కోర్ర రమేష్, జుకూరి గోపాలరావు,బెల్లంకొండ వెంకన్న, మాజీ సర్పంచులు భారీ భద్రం, చెన్న మోహన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, బోల్లంపల్లి సుధాకర్ రెడ్డి,పెంద్ర.అంజయ్య సూర్యనారాయణ రెడ్డి , ఇంటూరి పుల్లయ్య, రామిరెడ్డి, పోటు లెనిన్, శ్రీనివాస్, కొండ మైపాల్ వివిధ శాఖ అధికారులు నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# చెప్పిన మాట...ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటాం

### -పార్లమెంట్ ఎన్నికలలో అఖండ మెజార్టీతో గెలిపించాలి

### -రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

చెప్పిన ప్రతీ మాట... ఇచ్చిన ప్రతీ హామీ ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కోన్నారు.మండలం లోని చెన్నారం,చెరువుమాదారం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. చెరువుమాధారం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి,జెండా ఎగురువేశారు.బైరవునిపల్లి లో కాటమయ్య దేవాలయం నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.పైనంపల్లిలో వివాహ వేడుకలకు హాజరయ్యారు .ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ...రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక మరో హామీని కూడా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వచ్చా రమ్య, నాయకులు శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు బచ్చలకూరి నాగరాజు జెర్రీపోతుల అంజని కట్టెకోల సుధాకర్ మంకెన వెంకటేశ్వరరావు సుల్తాన్ వీరబాబు మానుకొండ వెంకటేశ్వరరావు,క డియాల నరేష్,వివిధ ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు,మాజీ సర్పంచ్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తప్పక గాలికుంటు వ్యాధి పై అప్రమతంగా ఉండాలి

### -జిల్లా పర్యవేక్షణాధికారి డాక్టర్.రమణి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

రైతులు తప్పని సరిగా గాలికుంటు వ్యాధి పై అప్రమతంగా ఉండాలని గాలి కుంటు వ్యాధి టీకాల కార్యక్రమం పర్యవేక్షణాధికారి డాక్టర్. రమణి సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు తప్పని సరిగా టీకాలు వేయించాలని సూచించారు.వ్యాధి వలన పశువుల పాల దిగుబడి తగ్గుతుందని అన్నారు. రైతులు పాడి పశువుల ద్వారా ఆర్థిక స్వాలంభన సాధించే దిశగా రైతులు పశువుల పోషణ పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, మండల పశు వైద్యాధికారి డాక్టర్.సంజయ్ రెడ్డి, ఎంపీటీపీ చంద్రమ్మ, రైతులు దండా రంగయ్య, సుభాష్,గోవింద్,వజ్జా శ్రీనివాసరావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నామకు రాష్ట్రపతి పుట్టిన రోజు శుభాకాంక్షలు



బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ నామకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక సందేశం పంపారు. భగవంతుడు నామకు మంచి ఆరోగ్యం, సంతోషాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనేక సంవత్సరాల పాటు దేశానికి నిరంతరం , అంకితభావంతో సేవ చేసేలా నామను భగవంతుడు ఆశీర్వదిస్తాడని తన సందేశం లో పేర్కొన్నారు.

**నూతన జంటకు రామోజీరావు ఆశీర్వాదం**

ఎంపీ నామ నాగేశ్వరరావు చిన్న కుమారుడు భవ్య తేజ – శేష మన్షో జ్యోతి లను ఆశీర్వదిస్తూ ప్రముఖ పాత్రికేయులు , ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ సీహెచ్ రామోజీరావు ప్రత్యేక సందేశం పంపారు. ఆరోగ్యం, సంపద, సఖ్యత లతో నిండిన వైవాహిక జీవితంలో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఆయన హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ నూతన జంటను దీవించారు. అలాగే ఐడీబీఐ ఎండీ & సీఈవో రాకేష్ శర్మ కూడా నూతన వధూవరులను దీవిస్తూ సందేశం పంపారు. జీవితాంతం సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఇంకా పలువురు ప్రముఖులు నూతన జంటను ఆశీర్వదిస్తూ సందేశాలు పంపారు.

# నేడు విద్యుత్కు అంతరాయం

**వైరాసూర్యమేజర్ న్యూస్::**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్తు వినియోగదారులకు గమనిక విద్యుత్ మరమ్మతుల దృశ్య ఆదివారము ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎస్సీ కాలనీ ఎస్టీ కాలనీ అయ్యప్ప టెంపుల్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగును విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని వైరా విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేడు రూరల్ మండలంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటనలి

**ఖమ్మం సూర్య రూరల్ మేజర్ న్యూస్ :**



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండలంలోని సత్యనారాయణ పురం, రెడ్డి పల్లి, ఎం.వి. పాలెం, కాచిరాజు గూడెం, కస్నాతండా, తనగంపాడు, గూడూరు పాడు, పల్లెగూడెం పోలేపల్లి, తీర్థాల, మంగళ గూడెం, పోలిశెట్టి గూడెం, జాన్ బాద్ తండా , పడమటి తండా, దారేడు, కామంచికల్, రామన్న పేట, దానవాయిగూడెం తదితర గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైన ఈయు మహాసభలు

- హాజరైన 250 మంది ప్రతినిధులు కార్మికుల
- సమస్యలపై సుదీర్ఘ చర్చ
- ఆంధ్రప్రదేశ్ నుండి హాజరైన సౌహార్ధ ప్రతినిధులు















**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్):**

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. రాష్ట్ర నలు మూలల నుండి వివిధ డిపోలకు ప్రాతినిథ్యం వహిస్తూ 250 -మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయ్యారు. ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో లో మహాసభల ప్రారంభ సూచికగా ఎంప్లాయిస్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు పద్మాకర్, ఎంప్లాయిస్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. వందలాది మంది కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్ వర్ధిల్లాలి, -ఏఐటియుసి జిందాబాద్ అనే నినాదాలతో సభ ప్రాంగణం హోరెత్తింది. సుదీర్ఘ కాలం కార్మిక హక్కుల కోసం ఆర్టీసీ -మనుగడ కోసం సుదీర్ఘ కాలం పోరాటాలు నిర్వహించి అసువులు బాసిన అమర వీరులకు మహాసభ నివాళులర్పించింది. మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమర వీరుల స్మారక స్తూపానికి పూలమాలలు వేసి -ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు తిమ్మినేని రామారావు నివాళులర్పించగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, వివిఎస్ బోస్, పోటు ప్రసాద్, పద్మాకర్, ఎస్. బాబు, వెంకట్ గౌడ్, నర్సింహాన్, పెద్ద సంఖ్యలో మహిళా కార్మికులు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అమరులకు -నివాళులర్పించారు. మహాసభ ప్రారంభం కాగానే గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు మరణించిన వారికి -సంతాప సూచికగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఆహ్వాన సంఘం పక్షాన ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్ ఆహ్వాన సంఘ స్వాగతోపన్యాసం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ. వెంకన్న అతిథులను, ఆహ్వానితులను, సంఘ బాధ్యులను వేదికపైకి ఆహ్వానించారు. మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ -మహాసభలలో తెలంగాణలోని ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి విస్తృత స్థాయిలో చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వం 21 శాతం ఫిట్మెంట్ ఇవ్వడం పై ప్రతినిధులు ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి 30 శాతం ఫిట్మెంట్ ఇవ్వాల్సిందేనని మహాసభ పక్షాన ఏకగ్రీవంగా తీర్మానించారు. అలాగే పెండింగ్లో ఉన్న తొమ్మిది డిఏలను తక్షణం విడుదల చేయాలని మహాసభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని -మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రక్రియను -వేగవంతంగా పూర్తి చేయాలని అపాయింట్మెంట్ డేట్ను ప్రకటించాలని మహాసభలో తీర్మానించారు. పెరిగిన ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్యను, సిబ్బందిని పెంచాలని తక్షణం ఆర్టీసీలో అన్ని విభాగాలకు -సంబంధించి నియమాకాలు చేపట్టాలని మహాసభ డిమాండ్ చేసింది. మహిళా కార్మికులకు ప్రత్యేక సెలవులతో -పాటు సౌకర్యాలు, విధి నిర్వహణలో సౌలభ్యం కల్పించాలని మహాసభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా -ఆమోదించారు. మహాసభ ఆది వారం కూడా జరగనుంది. తెలంగాణ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ -మహాసభలకు ఆంధ్రప్రదేశ్ నుంచి సౌహార్ధ సందేశాన్ని ఇచ్చేందుకు అక్కడి సంఘ బాధ్యులు దామోదర్, నర్సయ్య -లు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన







**ఖమ్మం సూర్య రూరల్ మేజర్ న్యూస్ :**

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అక్రమ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ,ఖమ్మంలోని ఆపార్టీ కార్యాలయం ఇంచార్జ్ గుండాల కృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడారు.ఎలాంటి ఆధారాలు లేకుండా ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు.లిక్కర్ స్కామ్ కేసులో 100 కోట్ల లావాదేవీలు జరిగాయని ఆరోపించిన అధికారులు, ఆధారాలు లేకుండా ఢిల్లీ కి తీసుకెళ్లడం బాధాకరం అన్నారు.తక్షణమే ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు లోపాయకారి ఒప్పందంతో...రాజకీయ కక్షలో భాగమే కవితమ్మ అరెస్టని కృష్ణ అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి,డోకుపర్తి సుబ్బారావు,కిషన్ నాయక్,షకీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ను మర్యాద పూర్వకంగా కలిసిన మైనింగ్ ఏ డి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మైనింగ్ ఏ. డీ సాయి నాథ్ జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో పనిచేసిన సంజయ్ కుమార్ మహబూబ్ నగర్ కు బదిలీ అయ్యారు.



# ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

అశ్వారావుపేట,సూర్య(మేజర్‌న్యూస్‌)- తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండున్నర నెలల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలో రూ.17.50కోట్లతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేసినట్లు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకపోతుందని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తోందన్నారు.ఇప్పటికే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షలు, మహాలక్ష్మిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ.500కే వంట గ్యాస్,ఇందిరమ్మ ఇళ్ళు తదితర ఐదు హామీలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే అమలు చేస్తోందన్నారు. అదే విధంగా మన నియోజకవర్గంలో కూడా పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయగా అవి జరుగుతున్నాయని అన్నారు. ప్రతీ రోజు ప్రజాపాలన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత పదేళ్ళుగా కాంగ్రెస్‌తో ఉన్న ప్రతీ కార్యకర్తకు నేను అండగా ఉంటానని నాకు సేవ చేసుకునే అవకాశం ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. అదే విధంగా 16 సామాజిక వర్గాలకు చెందిన కార్పొరేషన్‌లు ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు, మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, పాషా తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేను సన్మానించిన ఎంపిపి జల్లిపల్లి



అశ్వారావుపేట, సూర్య(మేజర్ న్యూస్)- మండల పరిషత్ పరిశీలనకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శనివారం సత్కరించారు. కార్యాలయానికి మొదటిసారిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రావడంతో ఆయనను ఎంపిపి శాలువాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిఓ సీతారామరాజు, ఎంపిటిసి వేముల భారతి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె పాషా, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం



బూర్గంపాడు,సూర్య (మేజర్ న్యూస్) - బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు నాయకత్వంలో శనివారం సారపాక ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ముందురోజు బీజేపీ ప్రభుత్వం ఈడీని ఉసిగొలిపి కవితను అక్రమ అరెస్టు చేసిందని దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వం బీఆర్ఎస్ ను, కెసిఆర్ ను లక్ష్యంగా చేసుకుని రాజకీయంగా ఇరుకున పెట్టాలనే ఉద్దేశ్యంతో కవితను అరెస్టు చేశారని ఆరోపించారు. కక్షసాధింపు చర్యలకు పాల్పడితే సహించేదిలేదని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని ఈడీ చర్యలు, మోడీ అరాచకాన్ని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, బెజ్జంకి కనకాచారి, గుల్మహ్మద్, చట్టి ఆంజనేయులు, సురేష్, తుపాకుల రవికుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి లో పదోతరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 18 నుంచి జరిగే పదోతరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల చీఫ్ సుపరిడెంట్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. టేకులపల్లి పరీక్ష కేంద్రంలో 180 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నారని వివరించారు. వారిలో కేజిబివీ, జ్యోతిభా పులే బాయ్స్, గర్ల్స్, జెడ్ పి ఎస్ సులానగ ర్, జెడ్‌పిఎస్ ముత్యాలంపాడు, జెడ్‌పిఎస్ బొమ్మనపల్లి, జెడ్ పి ఎస్ బేతంపూడి,ఆశ్రమ పాఠశాల కోయ గూడెం, విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు.ఉదయం 9.30 నుంచి 12.30 వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. త్రాగు నీరు, మెడికల్ సిబ్బంది, పోలీస్ బందోబస్తు, ఆయా డిపార్ట్మెంట్స్ ఏర్పాటు చేశాయన్నారు. విద్యార్థులను ఉదయం,9 గంటలకి పరీక్ష సెంటర్ లోకి అనుమతీస్తామన్నారు. విద్యార్థులు సిబ్బంది ఎవరుకూడ సెల్ఫోన్ లు. ఎలక్ట్రానిక్ వాచ్ లు తీసుకురాకూడదన్నారు.



## పొంగులేటి యువసేన ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) - ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షకు సిద్ధం అయిన 134 మంది విద్యార్థులకు మణుగూరు పొంగులేటి యువసేన అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సీఐ సతీష్ కుమార్ చేతుల మీదుగా పరీక్ష సామాగ్రిని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది అని అలాంటి దశలో తల్లిదండ్రుల మాటలు వింటూ ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఆటలకు, పరీక్షలకు గెలుపు, ఓటములు ఫెయిల్, పాస్ అనేవి సహజమని అవి ప్రామాణికంగా తీసుకుని ఆ ఫలితాలు పునరావృతం కాకుండా చూసుకోవాలి తప్ప భావోద్వేగాలకు లోనై అఘాయిత్యాలకు పాల్పడటం, ఇంటి నుంచి వెళ్లిపోవడం వంటివి చేయరాదన్నారు. జీవితంలో అన్నీ ఆనందాలు సమయానికి అవే వస్తాయని తెలిపిన ఆయన వాటి కోసం ఉన్నతంగా ఎదగాలంటే చదువుతో పాటు గెలుపు ఓటములను సమానంగా తీసుకు నే పద్ధతిని అలవరచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, శివ, సీనియర్ నాయకులు సామా శ్రీనివాస రెడ్డి, గణేష్ రెడ్డి, పెనుగొండ సాంబ శివరావు, యువసేన ప్రతినిధులు కరణ్ కర్, కిరణ్, తిప్ప శ్రీను, అఖిల్, అనిల్ రెడ్డి, ప్రీతమ్, వహీద్, రామయ్య, రామ్ సాయి, రవి కుమార్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ ఆర్యవైశ్యులకు అండగా ఉంటా

**- ప్రొద్దుటూరు నాగేశ్వరరావు.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - నేడు జరగబోయే ఇల్లందు పట్టణ ఆర్యవైశ్యుల ఎన్నికలలో తనను గెలిపించాలని ఇల్లందు పట్టణ, నియోజకవర్గ ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని ఆర్యవైశ్యుల పట్టణ వ్యాపారస్తుల సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారంతో పరిష్కరిస్తానని ప్రొద్దుటూరు నాగేశ్వరరావు శనివారం పట్టణ ఆర్యవైశ్యలను కోరారు. మొట్టమొదటిసారిగా ఇల్లందు ఆర్యవైశ్యులకు జరగబోయే ఎన్నికలలో పాల్గొంటున్నానని, ఆర్యవైశ్యుల పెద్దలు, నాయకులు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. ఆర్యవైశ్యుల ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల మధ్య ఏ ఇబ్బంది కలిగిన ఎప్పుడు పిలిస్తే అప్పుడు వచ్చి పెద్దల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆర్యవైశ్య పేద బిడ్డల సంక్షేమానికి వారి బిడ్డల చదువు పట్ల సహకరిస్తానని తెలిపారు. ఆర్యవైశ్య సంక్షేమానికి పాటుపడతానని ఆర్యవైశ్య పెద్దలు తీసుకోబోయే కార్యక్రమాల పట్ల అంకిత భావంతో పని చేస్తానని తెలిపారు.

## ఉన్నత శిఖరానికి పదో తరగతి పునాది - కౌన్సిలర్ బండారి



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డు కూలిలైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు శనివారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని,విద్యార్థిని విద్యార్థులకు పదో తరగతి భవిష్యత్తుకు పునాది అని విద్యార్థులకు తెలిపారు. ప్రభుత్వ స్కూల్లో పదో తరగత విద్యార్థుల పరీక్షలకు హాజరైన విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష అట్టలు, వెన్నులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కు వీడ్కోలు సమావేశంలో శుభాశీస్సులు అందజేసారు. ప్రధానోపాధ్యాయులు కళ్యాణ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం రామారావు, సత్యవాణి, ఊహ, రవీందర్, లాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సత్వర న్యాయం కొరకు జాతీయ లోక్ అదాలత్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు భవన సముదాయంలోని ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి , లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు జాతీయ లోక అదాలత్ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవధికార సంస్థ సెక్రటరీ గొల్లపూడి భానుమతి శనివారం ప్రసంగించారు. కేవలం కోర్టులలోని కేసులను పరిష్కరించడమే, కాకుండా సమాజంలోని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించడానికి కూడా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ తోడ్పాటును అందిస్తుందన్నారు. గ్రామాలలో అపరిస్కృతంగా ఉన్న చట్టానికి లోబడి పరిష్కరించడానికి వీలైనటువంటి సమస్యలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి ఒక దరఖాస్తు ద్వారా తీసుకొని వచ్చినట్లయితే వాటి సమస్యలను సానుకూల వాతావరణం లో సత్వరముగా పరిష్కరించడానికి ముందు ఉంటామని తెలిపారు. అదేవిధంగా భారతదేశంలోని వివాహ వ్యవస్థకు అత్యంత ప్రాముఖ్యత ఉన్నదని కానీ ప్రస్తుత రోజులలో మహిళలు సాధించిన ఆర్థిక స్వాలంబన, విద్యాపరంగా సాధించిన పురోగతి ,కోరుకునే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు వేరసి సాధించిన మహిళా సాధికారతలతో ఓర్పు ,సహనం కోల్పోయి చిన్న చిన్న విషయాలకు మహిళలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారని ,మునుపెన్నడూ లేనివిధంగా



మనోవర్తి (భరణం) కేసులు ,వరకట్న వేధింపుల కేసులు, గృహహింస కేసులు అంటూ నానా రకాల కేసులతో వివాహ వ్యవస్థకు తూట్లు పడుతున్నాయన్నారు. మహిళలు సహనానికి ప్రతిరూపాలని, కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేయరాదని వారి పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అయినా ఒక అడుగు వెనుకు తగ్గి , ఓర్పుతో కుటుంబ సభ్యులును కాపాడుకోవాలని, తద్వారా తమ ఇల్లు ,చుట్టూ ఉన్న సమాజం, గ్రామలు ,పట్టణాల, పురోభివృద్ధికై తోడ్పడుతారని హితవు పలికారు. పిల్లలను అనాధ శరణాలయాల పాలు చేరాదని, తల్లిదండ్రులు విడాకులు తీసుకోవడం వల్ల పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని, కొంతమంది తమ పిల్లలను తమ ఊళ్ళలో వదిలి విదేశాలలో ఉద్యోగం చేయడం సరికాదని, తల్లిదండ్రుల ప్రేమాభిమానాలు పిల్లల భవిష్యత్తుకు దోహదపడతాయని, ఉద్బోధించారు. కక్షిదారులందరూ చిన్నచిన్న పరిణామాలకు గొడవలు పడి కోర్టుల చుట్టూ తిరిగి ,తమ విలువైన సమయము, ధనము, ప్రశాంతతను కోల్పోతున్నారని, దరిమిలా తప్పు చేసిన వారు క్షమించమని ధైర్యంగా అడగడంలో తప్పు లేదని, అదేవిధంగా తప్పు చేసిన వారినీ క్షమించిన వ్యక్తి ఔదార్యము వెల్లడవుతాయని, కావున రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకొని రాజమార్గంలో నిత్యజీవితం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే .సాయి శ్రీ, మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.శివ నాయక్.బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, కొత్తగూడెం డిఎస్పి ఎమ్. డి.అబ్దుల్ రహమాన్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, తోట మల్లేశ్వరరావు, లక్కినేని సత్యనారాయణ ,సహాయ కార్యదర్శి కాసాని రమేష్, వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ కరుణాకర్ , 2 టౌన్ ఎస్ హెచ్ ఓ రమేష్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు ,కక్షిదారులు పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో కక్షిదారులకు పులిహోర పంపిణీ చేశారు.

## రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని అమరజీవి పొట్టి శ్రీరాములు

### -డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్) – ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు సైతం లెక్కచేయని అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పాల్వంచ వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రాణం పోయే వరకు ప్రత్యేక రాష్ట్రం కావాలి అంటూ పోరాటం చేసి, ఆమరణ దీక్ష చేపట్టి, దీక్షలో ప్రాణాలొదిలిన ధన్యజీవి శ్రీరాములని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పాల్వంచ మండల అధ్యక్షులు చలవాది ప్రకాష్, పట్టణ అధ్యక్షులు తాటికొండ సురేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, బ్యాంకు చారి, సిపిఎం నాయకులు దొడ్డా రవి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గూడెపు శ్రీనివాస్, సెక్రటరీ మహంకాళి సాయి, వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు గుబ్బ దుర్గ, సెక్రటరీ పొన్నూరు శ్రీదేవి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ రేపాక పద్మజ, కంతాల జగదీష్, గాదంశెట్టి కుమార్, పెండ్యాల శేషు, నాంపల్లి వేణు, మానేపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పశువులుకు గాలికుంట వ్యాధి నిరోధక టికాల కార్యక్రమం



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిదోలోని మర్కోడు గ్రామంలో జెడ్పిటిసి ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్యఅధికారి బి పురెందర్ పశు వైద్యులు సంతోష్, డాక్టర్ ఆనంద్ రావు, పశువులకూ గాలి కుంట వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో పాడి రైతులు వద్దనున్న పశువులకు గాలికుంట వ్యాధులు వస్తున్నాయి కనుక మండలంలో ఉన్న గోపాలమిత్ర బృందం అన్ని గ్రామాలలో తెలియజేస్తూ పశువులకు ఏమైనా ఇబ్బంది ఉంటే రైతులు టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమరం శంకర్ బాబు, పశుగణన సహాయకుడు రోల్లకంటి రమేష్ బాబు, రైతులు పాల్గొన్నారు.

## మర్కోడులో పోషణ పక్వాడ కార్యక్రమం



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – పోషన పక్వాడ కార్యక్రమాలను పురస్కరించుకొని మర్కోడు పంచాయతీ కిచ్చెనపల్లి అంగన్వాడి కేంద్రము లోజరిగిన కార్యక్రమంలో సూపర్ వైజర్ సుమలత గ్రామస్థులకు ప్రతి రోజు వివిధ రకముల మన ఇండ్లలో లభించే పండ్లు కూరగాయలు ఆకుకూరలు క్రిమిసంహారక మందులు వాడకుండా పండించు కోని ఉపయోగించటం వలన జబ్బులు రాకుండా ఆరోగ్యం కాపాడు కోవచ్చునని ఎక్కువ గా పెరటి తోటలు పెంచు కావాలని వివరించటం జరిగింది. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాల కు 2 స ,, నిండిన పిల్లల్ని పంపించాలని అంగన్వాడీ కేంద్రంలో 6 స ,,ఉచిత విద్య నేర్పించి బడికి సంసిద్ధత చేసి పంపించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శిరీష, జయ శ్రీ, విజయ, జయ, చిత్ర, పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసులు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – టేకులపల్లిలోని బోడు సెంటర్లో పోలీసులు వాహన తనికీ నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఓ ట్రాక్టరును సీజ్ చేసి రవాణా చేసే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఎస్ ఐ సైదా రాహూప్ కథనం ప్రకారం శుక్రవారం రాత్రి పట్టుబడ్డ ట్రాక్టర్ ను సీజ్ చేసి ట్రాక్టర్ నడుపుతున్న కొర్ర సురేందర్ అనే వ్యక్తిపై చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం శంభునిగూడెం కాలువలో చోరీకి పాల్పడి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా లక్ష్మీదేవిపల్లి మండలం రామదాసు తండాలో కూడా పోలీసులకు పట్టుబడ్డాడు. సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా నిందితులు ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తుండగా గుర్తించి ఆపి, ఇసుక రవాణాకు అనుమతిని చూపించమని నిందితులను ప్రశ్నించగా సమాధానం తెలపకపోవడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మద్యం మత్తులో గుళికలు మింగి వృద్ధుడు మృతి

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో గుళికలు మింగి వృద్ధుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని అల్లిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అల్లిపల్లి గ్రామానికి చెందిన నందిగామ వెంకటేశ్వరరావు(72) శుక్రవారం రాత్రి అతిగా మద్యం సేవించి మద్య మద్యలో ఏమి చేస్తున్నాడో తెలియని క్రమంలో పంట పొలాలకు తెచ్చుకున్న గుళికలను మింగడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. ఈ దిశలోనే మృతుడి కొడుకు నందిగామ ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అన్నారపు వెంకటేశ్వర్లు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నాయకులు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ సి ఆర్ భవన్ లో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు కి సిపిఐ నాయకులు జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాదం, పట్టణ కార్యదర్శి అడసుమల్లి సాయిబాబా , మండల.కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు. యస్ కే పాషా. కేటీపీస్ రిటైర్డ్ డి ఈ పీవీరావు, వి రవి తదితరులు ఉన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

-ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి
- ఫిర్యాదుల కోసం 1950
టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు
-సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు
౦ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ 1095 కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు.మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సి.ఎం.సి కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని , ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి , అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, కలెక్టరేట్ సూపర్డెంట్ తిరుమల చారి, ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి సుశీల, ఎలక్షన్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ కో ఏఈ మహేష్ ను ఆశీర్వదించిన ఎంఎల్ఏ జారె ఆదినారాయణ.



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ట్రాన్స్ కో ఏ ఈ జల్లిపల్లి మహేష్ వివాహం సందర్భంగా శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఏ ఈ మహేష్ ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ నెల 18 వ తేదీన ఏఈ మహేష్ వివాహమోహొత్సవం జరగనున్న క్రమంలో శనివారం రాజకీయ ప్రముఖులు, స్నేహితులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఎల్లిన రాఘవరావు, కాంగ్రెస్ నాయకులు కోటగిరి సత్యంబాబుదంపతులు, ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ,చీకటి శ్రీనివాసరావు, కాంగ్రెస్ యువ నాయకుడు జల్లిపల్లి కిషోర్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-మండల రేలా రేలా సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం గుండాల కస్తూరిబా పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ ను నిర్వాహకులు కొమరం సంజీత అందజేశారు. ఈ కార్యక్రమంలో రేలా రేలా సేవా సమితి సభ్యులు స్వరూప,ఎస్ఓ శ్రావణి సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండ పరీక్షలు వ్రాయాలి

– భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు మనసులో ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ఏకాగ్రతతో మనసు పెట్టి ప్రత్యేక దృష్టి సారించి పరీక్షలు బాగా రాసి, ఏ గ్రేడ్ లో పాస్ కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు మంచిగా రాస్తే వారికీ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మనస్ఫూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. సోమవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు విషెస్ తెలియజేస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసే ఈ పరీక్షలు మీరు ప్రశాంతంగా వ్రాసేందుకు సంబంధిత ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు చేశారని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కావద్దని, భయపడవద్దని, నిర్భయంగా ధైర్యంగా పరీక్షలు రాయాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు 55, వసతిగృహాలు 21, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు 03, మొత్తం 79



ఇన్స్టిట్యూషన్లలో 2587 మంది 10వ తరగతి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు గాను 38 మంది పదవ తరగతి పిల్లలు లాంగ్ ఆబ్సెంట్ ఉన్నారని ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న వారిలో బాలురు 1139, బాలికలు 1410 కలిపి 2549 మంది పిల్లలు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరవేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పిల్లల వెంట పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షల్ని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని, పరీక్షలు జరుగు సమయంలో వైద్య సిబ్బంది ప్రతి పరీక్షా కేంద్రంలో అందుబాటులో ఉండాలన్నారు. పారిశుద్ధ్యం, త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం,తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థిని విద్యార్థులు అస్వస్థతకు గురి అయితే తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించి ఐటీడీఏకు మంచి పేరు తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిల్లలందరూ ఎటువంటి భయం లేకుండా, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు.

## వినియోగదారులు చట్టంలపై ఆవగాహన కలిగి ఉండాలి- అడ్వకేట్ సాదిక్



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ప్రతి వినియోగదారులు వినియోగదారుల చట్టలపై ఆవగాహన కలిగి ఉండలని, అప్పుడే వినియోగదారులు మోసాలకు గురికాకుండా ఉంటారని అద్వకేట్ సాదిక్ పాషా తెలిపారు. స్థానిక గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల లో వినియోగదారుల హక్కుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జలిగిన సెమినార్ లో అడ్వకేట్ మహ్మద్ సాదిక్ పాషా, మెండురాజమల్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తు వినియోగదారుల రక్షణ కోసం వినియోగదారుల చట్టం 1986 దేశం లో అమల్లో ఉందని, 2019 లో ఈ చట్టం వినియోగదారులకు మరింత రక్షణ కల్పించే విధంగా సవరించబడిందని తెలియజేశారు. మోస పోయిన వినియోగదారులు నష్టపరిహారం కోసం వినియోగదారుల ఫోరం కు ఫిర్యాదు చేసి న్యాయం పోందవచ్చు అని, కోటి రూపాయల వరకు నష్టపరిహారం కోసం జిల్లా వినియోగదారుల ఫోరం ను, కోటి రూపాయల నుండి పది కోట్ల రూపాయల వరకు నష్ట పరిహారం కోసం రాష్ట్ర వినియోగదారుల ఫోరం ను, పది కోట్ల కు పైగా నష్ట పరిహారం కోసం జాతీయ వినియోగదారుల ఫోరం ను ఆశ్రయించాల్సి ఉంటుందని, సాదిక్ పాషా, మెండు రాజమల్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.యశోద, ఆర్థిక శాస్త్రం, వాణిజ్య శాస్తం అధ్యాపకులు కే.లక్ష్మి, డి. సుష్మిత, నాగేశ్వరరావు, హిమబిందు, నర్మద, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ 'కమ్యూనీటి సింగింగ్ శిక్షణా శిభిరం' ముగింపు

**–హాజరైన జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి బసవయ్య**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) – భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12 వ తేదీ నుండి 16వ తేదీ వరకు కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల లోని వివిధ జిల్లాల నుండి విచ్చేసిన సింగరేణి పాఠశాల, ప్రైవేట్ పాఠశాల 100 మంది విద్యార్థులకు సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ లో నిర్వహించిన కమ్యూనీటి సింగింగ్ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ,ఆర్సి, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే.బసవయ్య హాజరై స్కౌట్స్ విద్యార్థులను అభినంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో స్కౌట్స్ విధ్యార్థులకు దేశ భక్తి , నాయకత్వ లక్షణాలు, విపత్తుల సమయం లో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా దోహద పడుతుందన్నారు. యువత ను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని దీని కొరకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాన్ని అన్ని విద్యా సంస్థలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు విద్య తో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో కూడా భాగస్వామ్యులను చేయాలని అన్నారు. అనంతరం ఈ కమ్యునిటి సింగింగ్ శిక్షణా కార్యక్రమం లో మంచి ప్రతిభ కనపర్చిన 10 మంది స్కౌట్స్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏజిఎం(పర్సనల్), సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ కమిషనర్ కే.శ్రీనివాస రావు, డివై.పిఎం, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ బి.సుశీల్ కుమార్, డివై.పిఎం జికే.కిరణ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, కోల్ బెల్ట్ లోని వివిధ ఏరియాల నుండి వచ్చిన పాఠశాలల స్కౌట్స్ స్టూడెంట్స్ వారి స్కౌట్ మాస్టర్స్, ఎల్.గొపాల కృష్ణ, ఎస్.సుధాకర్ రోవర్ స్కౌట్ లీడర్స్ రోవర్సు పాల్గొన్నారు.



## ఘనంగా అంగన్వాడీ సెంటర్స్ లో పోషణ్ పక్వాడ కార్యక్రమం



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )– మున్సిపాలిటీపరిధిలోని 23వ వార్డు కూలీ లైన్ అంగన్వాడి సెంటర్స్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ అభియాన్ పక్వాడ వారోత్సవాలను ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి , అంగన్వాడి సూపర్వైజర్ శారద, పోషణ అభియాన్ హబ్ సెంటర్ సూపర్వైజర్ జహీదాలు హాజరై మాట్లాడారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పూర్తిగా ఐరన్ శాతం పెరగడం కోసం రక్త సమృద్ధి కోసం సంపూర్ణ ఆరోగ్యం కోసం అనేక కార్యక్రమాలు ప్రభుత్వాలు చేపడుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా వచ్చే మిల్లెట్స్ ఆహార పదార్థాలు పాలు, గ్రుడ్లు, బియ్యం, నూనె ఉప్పు, పప్పు, బిస్కెట్స్ అదేవిధంగా మందులు అన్ని సమృద్ధిగా అందరికీ అందేలా అంగన్వాడీ టీచర్స్, ఆయాలు తగిన జాగ్రత్తలు తీసుకొని మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. అనంతరం పోషణ్ అభియాన్ పక్వాడ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ గోగి రాధ, రజని, ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు, మహిళ సోదరీమణులు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జరిమానా జైలు శిక్ష.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇల్లందు జె ఎఫ్ సి ఎం కోర్టులో జరిమానా, జైలు శిక్షను ఇల్లందు మెజిస్ట్రేట్ కీర్తి చంద్రిక రెడ్డి విధించారు.బోల్ల పవన్ తండ్రి రాజేందర్ ,మెట్ల సునీల్, ఎస్.కె ముజాహిద్ ముగ్గురు పోలీసులు తనిఖీ చేస్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా ఒకొక్కరికి రూ 1500 ల జరిమానాలతో పాటు రెండు రోజులు జెల్ శిక్షను విధించినట్లు ఇల్లందు పట్టణ సీఐ టీ కరుణాకర్ తెలిపారు.

## దళిత నేత కొవ్వాకుల రాములు అకాల మరణం పట్ల సంతాపం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక 19వార్డు గోవింద్ సెంటర్ దాసరిగడ్డ కాలనీ కి చెందిన దళిత నాయకుడు, దాసరి కుల పెద్దమనిషి కొవ్వాకుల రాములు అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. స్థానిక దళిత నేతలు, వివిధ పార్టీల నేతలు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.మాదిగ జే ఏ సి,దళిత సంఘాల తరపున ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, పూలమాలవేసి నివాళి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టి ఎం పి అర్ ఎస్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ, జే ఏ సి జిల్లా అధ్యక్షులు ఆధూరి రవి మాదిగ, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బోశాల దుర్గారావు మాదిగ, జిల్లా నేత రాచపల్లి చంద్రశేఖర్ మాదిగ, సీనియర్ నాయకులు మేకల రమేష్ మాదిగ, తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## ఘనంగా అమరజీవి శ్రీరాములు జయంతి



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – వాసవి క్లబ్, జిల్లా, పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం అమరుడైన పొట్టి శ్రీరాములు 123 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి ని ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు అధికారికంగా జరపాలని కోరారు. అలాగే ప్రస్తుతం బ్రిడ్జి రోడ్ గా పిలువబడుతున్న ఈ రోడ్ ను పొట్టి శ్రీరాములు మార్గ్ గా పిలిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారధ, వాసవి క్లబ్ అధ్యక్షులు తోకల నాగేశ్వరావు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు గుప్తా, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మూర్తి, కురుచేటి శ్రీనివాస్, ఎండూరి భద్రం తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికై ఉచిత న్యాయ సలహాలు - భానుమతి

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– మహిళలు తమ అభ్యున్నతి, భద్రత, నాణ్యమైన విద్య, శిక్షణ , అన్ని రంగాల్లో అభివృద్ధి కొరకు న్యాయ సలహాలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవ సంస్థ సెక్రటరీ భానుమతి అన్నారు. జిల్లా న్యాయ సేవ సదన్ సమక్షంలో చంద్రోదయ సోషల్ వెల్ఫేర్ సొసైటీలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి అడ్వకేసి కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆమె విచ్చేసి మాట్లాడారు. మహిళల ప్రగతిని వేగవంతం చేయుటకు, అభివృద్ధిలో అంతర్భాగము చేస్తూ మహిళలను ప్రేరేపించడం కోసం, మహిళ సాధికారతను కల్పించడం, నిరుపేదలకు న్యాయ సేవ సదంలో ఉచితంగా న్యాయ సలహాలు పొందవచ్చని అన్నారు. ఎటువంటి న్యాయ సలహాల కొరకై ఎల్లవేళలా న్యాయ వాదులను సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు. మహిళల ఆరోగ్యము భద్రత, నాణ్యమైన విద్య శిక్షణ, అభ్యున్నతికి అన్ని రంగాల్లో అభివృద్ధి కొరకు ఆడవాళ్లు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ ముక్కాడ్ , సీనియర్ అడ్వకేట్ నిరంజన్ రావు , షీ టీం ఎస్సై రమాదేవి , వన్ టౌన్ సీ ఐ కరుణాకర్ , టూ టౌన్ సీఐ రమేష్ , ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ రూప , కమ్యూనిటీ సభ్యులు, స్వాతి మహిళా సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – తెలంగాణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతి అనాథ వృద్ధుల ఆశ్రమంలో శనివారం అన్నదానం నిర్వహించారు. విద్యానగర్ కాలనీ వాసులు పున్నం రంగవర్దని వారి భర్త పున్నం సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం ఆశ్రమంలో రూ. 5000 ల విలువ గల మెడికల్ కిట్ (బిపి, షుగర్ టెస్టింగ్ కిట్, ఆక్సిమీటర్, థర్మమీటర్ను) అందచేయడంతో పాటు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, పండ్లు, అలాగే రూ.1500 విలువ గల స్టీలు డబ్బా, నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్యనారాయణ కుటుంబాలు 50 సంవత్సరాల నుండి తెలుసు అని రామవరం వనందాస్గడ్డ ఏరియాలో నివసించే వారని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సెక్రటరీ సురేష్ కుమార్ మాట్లాడుతూ రంగవర్దని గారు అసోసియేషన్ ద్వారా ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలనుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జివివి ప్రసాదరావు మాట్లాడుతూ సత్యనారాయణకి ఫస్ట్ ఎయిడ్ అంటే చాలా ఇష్టం అని పేదలకు ఎప్పుడూ సేవ చేయాలనే ఆలోచనలో వుండేవారని గుర్తు చేసుచేశారు. ఆయన పేరుతో ఆశ్రమంలో మెడికల్ కిట్ ఇవ్వడం వారి ఆత్మ తృప్తి చెందుతుందని కొనియాడారు. అలాగే మెడికల్ కిట్ ఉపయోగించే విధానం విద్యానగర్ కాలనీ ప్రముఖ వైద్యులు కె.రమణాచారి నిర్వాహకులకు వివరించి వృద్ధులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శివరామ కృష్ణ, రాజేంద్రప్రసాద్, పాండురంగారావు, ధర్మారావు, గురుమూర్తి, సత్యానందం , కొండా రాములు, కామేశ్వరరావు, దాత రంగవర్దని, ఝాన్సీలక్ష్మీ, మైనేని సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కిట్లు వితరణ




చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని తెలంగాణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు వితరణగా శనివారం అందచేశారు.ఈ కార్యక్రమానికి సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ , ఆర్సి కే.బసవయ్య, ముఖ్య అతిథిగా హాజరై విధ్యార్థులకు పరీక్ష కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూపేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, జామెట్రీ కిట్లు అందజేయడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని కోరారు. యువత ఇటువంటి సామాజిక కార్యక్రమాలలో ముందుండాలని, విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహను అలవర్చుకోవాలని సూచించారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం వ్యవస్థ వ్యవస్థాపకుడు సిహెచ్ శ్రీకాంత్, స్పాన్సర్ కోదూరు నగేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి లక్ష్మి, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ మెరుగు చింటేశ్వర్, స్పాన్సర్ కోదూరు నగేష్, ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఉదయ్, కౌశిక్, శ్యామ్,జయంత్, శివ , చింటూ, బిట్టు , నిఖిల్, వంశీ, సమీర్, ఉపాధ్యాయ బృందం వనిత, మాధవి లత, రమేష్, హాఫీజున్, వీరూ నాయక్, భ్రమరాంబ దేవి, రూప, వాణి,జ్ఞాన కుమారి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళన మండల కమిటి ఎన్నిక

### – అధ్యక్షులుగా కటుకూరి శేఖర్బాబు



పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – పట్టణపరిధిలోని ఇందిరానగర్కాలనీలో గల కొమరం భీం ప్రాంగణంలో మాదిగల ఆత్మీయ సమ్మేళన మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మాదిగల ఆత్మీయ సమ్మేళన కమిటీ మండల అధ్యక్షులుగా కటుకూరి శేఖర్బాబు, ప్రధాన కార్యదర్శులుగా కటికల రంజిత్కుమార్, గంగాపూడి దుర్గప్రసాద్, గద్దల రమేష్, ఉపాధ్యక్షులుగా కుంపటి శివ, తడిమల్ల శివ, ఇమ్మడి స్ప్రాట్, జల్లి లక్ష్మయ్య, గద్దల మధుసూదన్, దాసరి అఖిల్, కోశాధికారిగా అలవాల సందీప్, దర్శపురం సహదేవుడు, కిన్నెర లక్ష్మణ్, మెరుగు అనిల్, కాసర్ల రాజు, వీలపాక సాంబశివరావు, కిన్నెర నవీన్, కార్యవర్గసభ్యులుగా నరపోగు ముఖేష్, దారెల్లి మధు, అల్లూరి శ్రీనివాస్, కాకటి సతీష్, కోట బాబు, కాకటి హుస్సేన్, ఇస్రాం శేషయ్య, పెంబుల మధు, ఇసనపల్లి వంశీ, కాకటి రవీంద్రబాబులను ఎన్నుకున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్పాషా...

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) – మున్సిపాలిటి పరిధిలోని సఫయ్బస్తీ నయీమ్ఖురేషి ఆఫీస్లో శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్పాషాలో పాల్గొన్నారు. ఇఫ్తార్ అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ ముస్లిమ్ మైనారిటీస్కి సమందించిన ప్రతి ఒక్కరు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషీతో పాటు అబిద్ హుస్సేన్, జాఫర్ ఖురేషి, ఇక్బాల్ మొహమ్మద్, సైడ్ తాజుద్దీన్, రంజాన్ ఖాన్, మహమ్మద్ హమ్మద్ పాల్గొన్నారు.



## త్రివేణి కిడ్స్ పాఠశాలలో అత్యంత ఉత్సాహంగా ఆక్టివిటీ డే



పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – మండలపరిధిలోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో ఉత్సాహంగా ఆక్టివిటీ డేని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని ప్రీప్రైమరీ విభాగపు ఉపాధ్యాయుల అనూష, గౌతమి, అరుణల పర్యవేక్షణలో ఆయా తరగతుల విద్యార్థులచే తయారు చేయించిన ఆక్టివిటీలను ప్రదర్శనగా ఉంచారు. పాఠశాల ప్రిన్సిపల్ ఇ.రామ్మూర్తి, వైస్ ప్రిన్సిపల్ జి.కవితల అధ్యక్షతన జరిగిన ఈ ప్రదర్శన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జి.వీరేంద్రచౌదరి, సిఆర్ఓ కె.మురళీకృష్ణ విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పెద్దమ్మగుడి ఈవోగా బాధ్యతలు స్వీకరించిన జి.సుదర్శన్





పాల్వంచ రూరల్; సూర్య (మేజర్న్యూస్) – మండలపరిధిలోని కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడి ఈఓగా మణుగూరు, శ్రీ నీలకంఠేశ్వరస్వామి దేవస్థానమునకు చెందిన ఈఓ జి.సుదర్శన్ శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. దేవస్థాన ఈవో పనిచే ఎన్.రజనీకుమారి సెలవులో ఉన్నందున దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషన్ ఉత్తర్వుల మేరకు అదనపు బాధ్యతలను సుదర్శన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈవో ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన అర్చకులు ఆశీర్వాచనంతో పాటు అమ్మవారి ప్రసాదమును అందచేశారు.

## ప్రభుత్వ మాతా శిశు హాస్పిటల్ లో మంచినీటి సౌకర్యం కల్పించాలి

### –సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– పట్టణపరిధిలో రామవరం లోని ప్రభుత్వ మాత శిశు హాస్పిటల్ లో మంచినీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు. శనివారం మాతా శిశు హాస్పిటల్ ను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా హాస్పిటల్ కి వచ్చిన ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. గత మూడు రోజుల నుండి హాస్పిటల్లో మంచినీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ కి రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రామవరం సెంటర్లో బాటిలతో మంచినీళ్లు తెచ్చుకుంటున్నారని దీనివలన రోగులు రోగి వెంబడి వచ్చే అటెండర్లు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పేరుకే పెద్ద హాస్పిటల్ కానీ కనీసం తాగడానికి కూడా మంచినీళ్లు లేవని అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. తక్షణమే అధికారులు స్పందించి హాస్పిటల్లో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, మూత్రశాలలు మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని హాస్పిటల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు ఉగ్గం కోటేశ్వరరావు, బదుగుల శివాజీ, సలీం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

